# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
మంగళవారం 18, జూన్ 2024 | 16 పేజీలు




## ఘనంగా బక్రీద్ వేడుకలు

సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లీం సోదరులు



మధ్యపేజీలో...

## అటవీ శాఖలో రక్షకులే.. భక్షకులు...!



మధ్యపేజీలో...

- -కలప స్మగ్లింగ్‌లో ఇంటిదొంగల పాత్ర
- -సిబ్బంది కనుసన్నల్లోనే వ్యాపారం ?
- -వద్దపేట కేంద్రంగా ఏం జరిగింది ?
- -కలప రవాణాలో ఎవరి పాత్ర ఎంత.. ?
- -ఇంటి దొంగలపై ఉదాసీనతా ?
- -లోగుట్టు ఎవరికెరుక...?

చర్ల ప్రభాతవార్త : రోజురోజుకు కనుమరుగవుతున్న అడవులను సంరక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యం అవుతుందని పర్యావరణ శాస్త్రసవేత్తల సూచనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవులను కాపాడుకునేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చింది. అడవులను నరికే వారిపై కఠినమైన కేసులు నమోదు చెయ్యాలని, చట్టాలను అమలులో ఎంతటి వారినైనా ఉపేక్షించ రాదని, అడవులను రక్షించాల్సిన గురుతర బాధ్యత అటవి శాఖపై ఉందని, ఓ పక్క ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా అటవిశాఖలో పనిచేసే కొందరు ఉద్యోగుల చేసే తీరుతో ఆ శాఖకే మాయని మచ్చగా మారింది.





## గణనీయంగా తగ్గిన ముడిపామాయిల్



మధ్యపేజీలో...

- 2.90 లక్షల టన్నుల లక్ష్యం చేరడం కష్టమేనా
- ఫ్యాక్టరీలకు ఇప్పటికే చేరింది కేవలం 70వేల టన్నులు
- మొన్న మే చివరికి 20వేల షార్టేజ్
- ఆయిలియర్‌కి మిగిలింది ఇక ఐదు మాసాలే
- వాతావరణ ప్రతికూలతలే ఇందుకు కారణమా
- ఆందోళన పడద్దంటున్న శాస్త్రవేత్తలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త : తోటల్లో పామాయిల్ దిగుమతులు గణనీయంగా పడిపోయాయి. అశ్వారావుపేట-అప్పారావుపేట ప్రాసెసింగ్ యూనిట్ల పరిధిలో ప్రస్తుతం ఫలాన్నిచ్చే తోటలు గరిష్ఠంగా 30వేల ఎకరాల దాకా ఉన్నా గత ఏడాదితో పోల్చుకుని చూస్తే గడచిన మే నెల చివరికి 20వేల ఎఫ్ఎఫ్‌బి షార్టేజ్ రావడం ఆందోళనకలిగించేదే. ప్రతీ ఏటా నవంబర్ నుంచి అక్టోబర్ నెలల మధ్యన ఉన్న కాలాన్ని ఆయిల్‌ఫెడ్ పరిభాషలో "ఆయిలియర్‌గా" పరిగణిస్తారని మనకు తెలిసిందే. కాగా గత సీజన్ అంటే నవంబర్-2022 నుంచి 2023 అక్టోబర్ వరకూ సాగిన లావాదేవీలో ఎరైవల్ డాటాని గమనించి నప్పుడు ఈ షార్టేజ్ తేలింది.

## బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఆపరేషన్స్ అండ్ పా)

16లో...

## జార్ఖండ్‌లో ఎదురుకాల్పులు

- -ఐదుగురు మావోయిస్టులు మృతి
- -భారీగా ఆయుధాలు స్వాధీనం



చర్ల, ప్రభాతవార్త : ఝార్ఖండ్‌లో వెస్ట్‌సింగ్ బూమ్ జిల్లా పరిధిలోని లిపుంగ పోలీసు స్టేషన్ పరిధిలోని గువ అటవీ ప్రాంతంలో 209 కోబ్రా బలగాలకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. 2వ పేజీలో...

## విత్తనం మొలకెత్తేదెట్లా..

- వేల ఎకరాల్లో విత్తనాలు వేసిన పత్తి రైతులు
- వర్షాలకోసం రైతాంగం ఎదురు చూపులు
- విత్తనాలు వేసేందుకు జంకుతున్న అన్నదాతలు



మధ్యపేజీలో...




# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్సే, ఇచ్చేదీ కాంగ్రెస్సే

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, జూన్ 17, ప్రభాత వార్త:

రాష్ట్రంలోని జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందనీ, రాబోవు రోజుల్లోనూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఇండ్ల స్థలాలు ఇచ్చేది కూడా మా ప్రభుత్వమేనని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాలు, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ సీఎంను కలిసి పలు సమస్యలపై వినతపత్రం సమర్పించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనీ, ప్రస్తుతం ఉన్న ప్రజాప్రభుత్వం ప్రజాపాలన అని రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి సంక్షేమంలో ముందడుగు వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను అనేక సంవత్సరాల నుండి



చేసిన పోరాటాల ఫలితంగా గత ముగ్గురు ముఖ్యమంత్రుల సాక్షిగా నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా జర్నలిస్టులకి వెంటనే ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఆదేశాలు ఇప్పటం జరిగిందని వినతిపత్రం పేర్కొన్నారు.

2024 వరకు ఉన్న అర్హులు అయిన జర్నలిస్టులు అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నాము. అక్రిడిటేషన్ గడువు ఈ నెల చివరితో ముగుస్తున్నందున, కార్డులను రెన్యువల్ చేయాలని కోరుతున్నాము. లేదా కొత్త కార్డులు ఇవ్వాలి. జర్నలిస్టుల బస్ పాసులను రెనువల్ చేయాలి. హెల్త్ కార్డులను పునరుద్ధరించాలని, రైల్వే పాసులు పునరుద్ధరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డు ఉన్న ప్రతీ జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా బస్ పాస్లో 1/3 రాయితిని వర్తింపచేయాలని కోరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్, డిప్యూటీ సెక్రెటరీ మందటి వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి విజేత, వనం నాగయ్య, మందుల ఉపేందర్, టెంజు పట్టణ అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, టీవిస్ చక్రవర్తి, వెంకటకృష్ణ, తోట గణేష్, సంతోష్, పిన్ని సత్యనారాయణ, ఈశ్వరి, వెంకటరెడ్డి, ఉత్కంఠం శ్రీనివాస్, పానకాల రావు తదితరులు పాల్గొన్నారు.

## జార్ఖండ్‌లో ఎదురుకాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మరో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనా స్థలం నుంచి రెండు ఎస్ఎల్ఆర్‌లు, ఇన్సాస్ రైఫిల్ 01, రెండు 303 రైఫిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఘటనా ప్రాంతంలో తప్పించుకున్న మావోయిస్టుల కోసం కూంబింగ్ ముమ్మరం చేశారు.

## మండలంలో ఘనంగా బక్రీద్

నడిగూడెం,జూన్17, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా ముస్లింలు జరుపుకున్నారు. స్థానిక ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ అన్నారు. అల్లాహ్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా బక్రీద్‌ను జరుపుకుంటారని మత పెద్దలు తెలియజేశారు. ఐక్యత, విశ్వసానికి కరుణ, భక్తి బావానికి ప్రత్యేకం బక్రీద్ అన్నారు. ఈద్గాల వద్ద పండుగ ప్రాధాన్యతను మత పెద్దలు తెలియజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మసీదుల్లో కూడా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.

## ప్రైవేటు పాఠశాలలపై లోపించిన పర్యవేక్షణ

నడిగూడెం,జూన్17, ప్రభాతవార్త :

ప్రైవేటు పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ లోపించిందని మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానికంగా మాట్లాడుతూ .. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించడంలో అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఫీజుల వసూళ్ళలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు దండు కుంటున్నాయని అన్నారు. ప్రైవేటు పాఠశాలలపై అధికారుల నిఘా కరువైందని అన్నారు. విద్యా హక్కు చట్టం -2009 సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తుండడంతో తల్లిదండ్రులు కూడా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యాశాఖ మౌనం వహించకుండా అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించే చర్యలు అధికారులు చేపట్టాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ మండల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కోదాడ ప్రభాతవార్త:

కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలు, బాలింతలు, రోగులకు బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కోదాడ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మండలపు కృష్ణకుమారి శేషు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి జన్మదిన దినోత్సవ వేడుకలు

నడిగూడెం,జూన్17, ప్రభాతవార్త :



కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సోమవారం మండల కేంద్రమైన నడిగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ .. రాజకీయంగా మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి పద్మావతిరెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ గుండు శ్రీనివాస్, ఎంపీటీసీ గుండు శ్రీను, పీఏసీఎస్ చైర్మన్లు గోసుల రాజేష్, డైరెక్టర్ రమేష్, నాయకులు మల్లేష్‌యాదవ్, లింగారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కిన్నెర నాగయ్య, భిక్షపతి, సతీష్, వీరయ్య, గున్నా శ్రీనివాస్, బాణాల నాగరాజు, సుధీర్, గుండు విజయరామారావు, సతీష్, సైదులు, గోపినాథ్, విజయ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి జన్మదిన వేడుకలు

అనంతగిరి ప్రభాతవార్త:



అనంతగిరి మండలంలో ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, గుర్రం వెంకటరెడ్డి, అనంతగిరి మాజీ సర్పంచ్ వెన్నెపల్లి వెంకటేశ్వర్లు, అనంతగిరి మాజీ ఎంపీటీసీ ఈదుల కృష్ణయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, మొగలైకోట గ్రామ శాఖ కిరణ్ రెడ్డి, మొగలైకోట మాజీ ఉపసర్పంచ్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు

కోదాడ ప్రభాతవార్త:

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో శాసన సభ్యురాలు ఎన్.ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్, డీసీసీ ఉపాధ్యక్షులు పార సీతయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు భారీగా తరలివచ్చిన కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు



జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని కోదాడ నియోజకవర్గ ప్రజలకు మరింత కాలం వారు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# దివ్యాంగులలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

## -విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ కో-చైర్మన్ అందె రాంబాబు



మల్హర్‌రావు, జూన్ 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల భవనంలో సోమవారం జరిగిన సమావేశంలో విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ కో-చైర్మన్ అందె రాంబాబు, రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దివ్యాంగులకు రూ.4వేల నుండి రూ.6వేలు వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, గీత కార్మికులకు, బీడి కార్మికులకు రూ.2వేల నుండి రూ.4వేల ఫెన్షన్ పెంచుతామని చెప్పి 6నెలలు గడుస్తున్న ఇప్పటికీ తెలంగాణ ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని, తక్షణమే ఫెన్షన్‌లు పెంచుతూ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణలో మహిళలకు ఏవిధంగా ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారె, అదేవిధంగా దివ్యాంగులకు కూడా ఉచితంగా ప్రయాణించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెలోషిప్(పిహెచ్‌డి) వయసు మరియు నెట్(ఎన్ఇటి)నుంచి దివ్యాంగులందరికీ మినహాయింపు ఇవ్వాలని, శారీరక వికలాంగుల రోస్టర్ 56ని 10లోపు మార్చాలని, ప్రస్తుతం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే అన్ని ఉద్యోగాలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇట్టి సమస్యల పరిష్కారం కోసం మంద క్రిష్ట మాదిగ ఛలో హైదరాబాద్ కార్యక్రమం కోసం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దానికోసం గ్రామగ్రామాన విహెచ్‌పిఎస్ గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు పునర్నిర్మాణం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు చిట్టి రాజు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జ్ చంద్రమౌళి మాదిగ, ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ అంత అడుగుల సురేష్ మాదిగ, ఎమ్మార్పిఎస్ నాయకులు డోర్నాల రాజేందర్ మాదిగ, ఎమ్మార్పిఎస్ నాయకులు భద్రయ్య, పోనపాకుల కుమార్, మంద తిరుపతి, మంద కిరణ్, విహెచ్‌పిఎస్ నాయకులు శరత్‌బాబు, దేవేందర్, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## సీతారాంపురంలో చోరీ

పెనుబల్లి, జూన్ 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామ శివారు సీతారాంపురం గ్రామంలో శనివారం రాత్రి చోరీ సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వేమిరెడ్డి ప్రతాపరెడ్డి తమ కుటుంబ సమేతంగా తలుపుకి గడియపెట్టి బయట పడుకుని నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగలగొట్టి లాకర్‌లో ఉన్న సుమారు 12 తులాల బంగారం, రూ. 70 వేల నగదు దొంగలించికెళ్ళినట్లు బాధితుడు సోమవారం వియం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవోపేతంగా ప్రారంభమైన మహాకుంభాభిషేకమహోత్సవం



కొత్తగూడెం, జూన్ 17 - ప్రభాతవార్త:

కుంభాభిషేకం ద్వారా ఆలయం యొక్క ఆధ్యాత్మిక సారాన్ని తిరిగి శక్తివంతం చేసి శుద్ధి చేస్తుందని, దాని దైవిక ప్రకంపనలు పవిత్రతను పునరుద్ధరిస్తుందని నమ్ముతారు. రుద్రంపూర్‌లోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో మూడు రోజుల పాటు జరిగే కుంభాషేక మహోత్సవం మొదటి రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 7.30 గంటలకు విశ్వక్సేన ఆరాధన, పరిషత్తు, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశన,. ధ్వజారోహణ, అగ్ని మదనం, ద్వారాతోరణం, ధ్వజకుంభారాధన, అగ్ని ప్రతిష్ట, కుంభస్థాపన, మూల మంత్రహోమం, లక్ష్మీగణపతి హోమం, సాయంత్రం సామూహిక విష్ణుసహస్త్రఆమం పఠనం, ద్వారా తోరణ ధ్వజకుంభారాధన, నిత్యాపూర్ణాహుతి కార్యక్రమాలు వైభవోపేతంగా రుత్వికులు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మంగళ, బుధ వారాల్లో ఈ పూజలు కొనసాగుతాయని భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా ఆలయ కమిటీ తెలిపింది.

## రియల్ ఎస్టేట్ వ్యాపారి మృతికి కొత్వాల సంతాపం

పాల్వంచ టౌన్, జూన్ 17 - ప్రభాతవార్త:

ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి రొండ్ల నాగిరెడ్డి గుండెపోటుతో మరణించారు. పాల్వంచ మండలం పరిధిలోని కేశవాపురం గ్రామంలోని ఆయన గృహానికి కొత్వాల వెళ్లి నాగిరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండంవెంకన్న, యర్రంశెట్టి మధు, రోశయ్య చౌదరి, శ్రీలక్ష్మి, రొండ్ల నర్సిరెడ్డి, గందం నరసింహారావు, సతీష్‌లు పాల్గొన్నారు.

## వర్షాల కోసం నర్సాపురంలో కప్పలతల్లి ఆట

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం నరసాపురం గ్రామంలో సోమవారం వర్షాలు కురవాలని కోరుతూ గ్రామస్తులు కప్పతల్లి ఆట ఆడారు. చిన్నారులు రోకలికి పచ్చి బట్టలో కప్పను కట్టి కప్పతల్లి పాట పాడుకుంటూ ఇంటింటికి తిరిగారు. వానలు కురవాలని తాగు, సాగు నీటి సమస్య తీరాలని పిల్లలు పాటలు పాడగా మహిళలు రోకలిపై నీటిని పోసి పూజలు చేశారు.

# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

## శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

ప్రభాతవార్త, సూర్యాపేట:



జిల్లాలో సోమవారం బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లింలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు. బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. బక్రీద్ పండుగ ప్రాధాన్యతను మత పెద్దలు తెలియజేశారు. కోదాద,



హుజూర్నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో బక్రీద్ పర్వదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. సూర్యాపేటలో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పలువురు నాయకులు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింల వద్దకు వెళ్లి బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు. దైవభక్తికి, త్యాగనిరతికి నిదర్శనం బక్రీద్ అన్నారు. హజ్రత్ ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటున్నారన్నారు. ఐక్యత, విశ్వాసం, కరుణ, భక్తి భావానికి సంకేతం బక్రీద్ పర్వదినం అన్నారు. స్వార్థం, అసూయ, రాగద్వేషాలు లేని త్యాగనిరతిని వ్యాపింప చేయడమే బక్రీద్ పండుగ ఉద్దేశం అన్నారు. జిల్లావ్యాప్తంగా పలువురు ప్రముకులు ముస్లిములకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# అల్లా దయ అందరిపై ఉండాలి

## తాగ్యాగానికి ప్రతీక బక్రీద్

## మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ

పెన్‌పహాడ్,17జూన్,ప్రభాతవార్త:

త్యాగానికి ప్రతీక బక్రీద్ అని,అల్లా దయ అందరిపై ఉండాలని ఆ బగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ అన్నారు.సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని పెన్‌పహాడ్ ఈద్గాల్లో నిర్వహించిన ప్రార్ధనలో పాల్గొని తోటి ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.త్యాగం సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలని ,దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. భక్తి భావం విశ్వాసం కరుణ



ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్దలతో ముస్లీంలు ఘనంగా జరుపుకోవాలని అన్నారని,బక్రీద్ సోదరభావం, ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.అల్లా ఆశిస్సులు ప్రజల ఒదరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ముస్లిం సోదరులు ఒకరినొకరుఆలింగనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో షేక్ లతీఫ్,మస్జిద్ అమీర్‌సాబ్ సయ్యద్,అలీ సాహె జాన్,రహీమాన్,చాంద్,మదర్,అజ్జు, లాల్ మీరా,పకీర్‌సాబ్,మహబూబ్ అలీ,రజిమ్,ఉస్మాన్,జాన్, షరీఫ్, జమాల్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తి, శ్రద్ధలతో హరే రామ నామ జప యజ్ఞం

రాజాపేట ప్రభాతవార్త:

గీతా జయతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బల్ల దామోదర్, కునూరు బిక్షపతి, బుడమ సత్యనారాయణ, నాల్ల శేఖర్ పద్మ, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ(మఠం) వంశపారంపర్య పూజారి మహంత్ రామేశ్వర్ దాస్ వైష్ణవ్, కటకం లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. రాజాపేట ఎంపీటీసీ సభ్యులు దాచేపల్లి రాజు సునీత దంపతులు వారి కుమారుడు సాయి వినీత్‌లు ప్రసాద వితరణ చేశారు.




## నేత్రవైద్యచికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు నందు గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఈ నెల 20వ తేదీన మెడివిజన్ కంటి ఆసుపత్రి హైద్రాబాద్ వారిచే ఉచిత నేత్రవైద్యచికిత్స శిబిరం నిర్వహించబడుతుందని ఆ సంఘ అధ్యక్షుడు జీ.భూషణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు తమ వద్ద గల ఈహెచ్ఎస్(హెల్త్‌కార్డు కలిగిన వారు) కార్డులను తీసుకుని శిబిరంకు రావాలని పరీక్షల అనంతరం చికిత్సకు అర్హులైన వారిని ఆ రోజు సాయంత్రం హైద్రాబాద్ ఆసుపత్రి వారే ఉచిత ంగా తీసుకుని వెళ్ళి తీసుకువస్తారని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో జీ.వెంకన్న, ఎస్.హనుమంతరావు, ఎం.ఏ.ఖాదర్ ఉన్నారు.

## నిస్సాహయురాలికి యశోద ఫౌండేషన్ ఆర్థిక సహాయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని కొర్రాజులగుట్ట ప్రాంతంలో నివసిస్తున్న యశోద అనే మహిళ పక్షవాతంకు గురై పట్టించుకునే వారు ఎవ్వరూ లేక నిస్సాహయురాలిగా మారిన విషయాన్ని తెలుసుకున్న పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షుడు కొమ్మగిరి వెంకటేశ్వర్లు రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దాతలు ముందుకు వచ్చి నిస్సాయురాలైన యశోదకు తోచిన సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పన దాసుబాబు, ఫౌండేషన్ సభ్యులు మారం ఈశ్వరరెడ్డి, లంకా యుగేందర్, కొమ్మగిరి నిహాల్, అలవాల రాజా పెరియార్, కారుమంచి సతీష్, మేకల లత, తెల్లం సమ్మక్క, కంచర్ల కుమారి, కార్యదర్శి కొప్పుల నాగమణి, ఇల్లందుల హేమలత, చిప్పనపల్లి సమత తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో విద్యుత్ సరఫరాలో మంగళవారం అంతరాయం ఏర్పడనుందని భద్రాచలం విద్యుత్ శాఖ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పట్టణంలో ఉన్న రెండు సబ్‌స్టేషన్‌లలో అత్యవసర మరమ్మత్తులు నిర్వహించే దృష్ట్యా సుమారు రెంటలు సమయం పట్టే అవకాశం ఉన్నందున ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బక్రీద్ పండుగను మండల వ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలు, మసీదులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రవక్త ఇబ్రహీం త్యాగాలను మననం చేసుకున్నారు. ముస్లిం మత పెద్దలు సందేశం ఇవ్వగా చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదలకు అన్న, వస్త్ర దానాలు చేశారు. సర్వ మానవ సమానత్వానికి ఈ పండుగ ప్రతీకగా మతపెద్దలు వివరించారు.

## ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

-23న జరిగే ఏఐటీయూసీ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక కపర్తి భవన్‌లో సీపీఐ మండల కార్యవర్గ సమావేశం సబ్బం నాగేశ్వరరావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ .. స్థానిక సమస్యల పరిష్కారం కొరకు సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాల చేయాలని, అలాగే కార్మిక సంఘాటిత అసంఘటిత రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.




ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ .. జూన్ 23న ఏఐటీయూసీ జిల్లా మహాసభ సారపాకలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మోదీ 44 కార్మిక చట్టాలు రద్దు చేయాలని చూస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మకాలు చేసి ప్రైవేట్‌పరం చేస్తుందని విధానాలను అడ్డుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కే.వీ.రావు, నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి, ఏఐటీయూసీ మల్లికార్జున్, మండల సీనియర్ నాయకులు బర్ల వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి పాండవుల భిక్షం, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జహీర్, ముదిగొండ బాలకృష్ణ, ముంతాజ్, వంకాయలపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మసీదుల్లో ముస్లీం సోదరుల ప్రార్థనలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బక్రీద్ పర్వదినం సందర్భంగా లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న మసీదుల్లో ముస్లింలు సోమవారం ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ త్యాగానికి, సత్యానికి ప్రతీక అని, మహ్మద్ ప్రవక్త బోధించిన సమైఖ్యతను సహోదర భావాన్ని అందరూ ఆచరించాలని హీమాం ముస్లింలకు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలు ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ప్రార్థనలో ముస్లింలు షాజహాన్, రబ్బాని, అక్బర్, అంజర్, అమాన్, మస్తాన్, సలీం, సంసుద్దీన్, యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సొమ్ము తిరిగి చెల్లించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దళిత బంధు పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితుల వద్ద తీసుకున్న సొమ్మును తిరిగి చెల్లించాలని దళిత హిందూ మాలనాడువెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు డిమాండ్ చేశారు. ఆ సంఘ సమావేశం సోమవారం రేగుబల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అమాయక దళితుల వద్ద దళిత బంధు పథకం పేరుతో రెండు పార్టీలు డబ్బులు వసూలు చేశాయని, ఇంత వరకు దళితులకు ఎటువంటి పథకాలు అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారి డబ్బులు వారికి తిరిగి చెల్లించాలని, లేనిపక్షంలో సంఘం తరుపున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఆ సంఘ నాయకులు కన్నయ్య, నర్సింహారావు, నాగరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాయం రాములమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి పాయం రాములమ్మ అనారోగ్యంతో మృతిచెందగా .. మృతదేహాన్ని దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాయం కుటుంబసభ్యులకు సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజారిసూర్యచంద్రరావు, నర్సాపురం మాజీ సర్పంచ్ వర్సా శివరామకృష్ణ, ఆకారపు శ్రీనివాసాచారి, టీ.మునేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పరామర్శ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం నడికుడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జగిడి లచ్చమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి, నాయకులు సోమవారం ఆమెను పరామర్శించారు. అలాగే అత్మారామ దేవాలయ కమిటీ మెంబర్ ఉబ్బా నర్సింహారావు కుమారుడు జ్ఞానేశ్వర్‌కు ఒక రోడ్డు ప్రమాదంలో కాలు విరగగా ఆయన కుటుంబాన్ని నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దామెర్ల శ్రీనివాస్, పొడియం సుబ్బారావు, జెట్టి రామకృష్ణ, రాజేష్, అర్జున్, సున్నం వెంకటేశ్వర్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనంకు శ్రావణ్‌శాస్త్రికి ఆహ్వానం

నెక్కొండ, జూన్ 17, ప్రభాతవార్త

ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఐవీఎఫ్ఏ ఆధ్వర్యంలో ఈ నెల 23న న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన జ్యోతిషవాస్తు బ్రహ్మ బూరుగుపల్లి శ్రావణ్ శాస్త్రికి ఆహ్వానం అందింది. ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ యుఎస్, ఇండియా చార్టర్లు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సమ్మేళనంలో పాల్గొనేందుకు అవకాశం దక్కింది. న్యూఢిల్లీలోని ప్రఖ్యా ఇంటర్నేషనల్ హోటల్ రాడిసన్ బ్ల్యూలో నిర్వహించనున్న ఈ సదస్సుకు దేశ, విదేశాల నుండి వేద జ్యోతిష పండితులు హాజరవుతున్నారు. ఆధునిక సమాజంలో ప్రజలకు ఎదురవుతున్న సవాళ్లకు జ్యోతిష శాస్త్రం తమ పరిధిలో నూతన పరిష్కారాలు కనుగొనే దిశగా చర్చలు సాగనున్నాయి. హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో 2006-08లో ఎంఏ జ్యోతిష్య శాస్త్రం అభ్యసించిన శ్రవణ శాస్త్రీ అప్పటి నుండి ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్‌గా సేవలందిస్తున్నారు. వివాహ సమయం- జ్యోతిష ప్రభావం అనే అంశంపై పరిశోధనాత్మక వ్యాసాన్ని సమర్పించారు. జాతక సమస్యలు-జ్యోతిష్య పరిష్కారాలు (ఆస్ట్రాలజికల్ రెమెడీస్) అనే అంశంపై తర్ఫీదు పొందుతున్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రవణ్కుమార్(శ్రవణ్‌శాస్త్రీ)కి తెలంగాణ ప్రాంతం నుంచి డిల్లీ సదస్సుకు హాజరవుతున్న నలుగురిలో తనకు ఒక్కరికి అవకాశం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ అరుదైన అవకాశం కల్పించడంలో సహకరించిన నిర్వాహకులకు శనివారం శ్రావణ్ పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. న్యూఢిల్లీలో ఈ నెల 21, 22వ తేదీలలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తమ బృందం పాల్గొననున్నట్లు తెలిపారు.

# న్యాయం చేయాలని మృతుని బంధువుల రాస్తారోకో

మోతె,17జూన్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ఉపేందర్ ఆదివారం రాత్రి ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టిన ఘటనలో మృతి చెందాడు.మృతికి కారణమైన దోషులను పట్టుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మృతుని బంధువులు ,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్ వద్ద సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై గంటకు పైగా రాస్తారోకో నిర్వహించారు. వాహనదారులు రాస్తారోకో చేస్తున్నవారితో వాగ్వివాదానికి దిగారు.దీంతో ఉద్రిక్తత పెరగడంతో పెద్ద సంఖ్యలో పోలీసులు అక్కడికి చేరుకున్నారు.సూర్యాపేట డిఎస్పీ రవి, సిఐ రామకృష్ణ,నడిగూడెం,మునగాల ఎస్ఐలు అక్కడి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులు,బంధువులతో చర్చలు జరిపి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

## మత సామరస్యానికి ప్రతీక బక్రీద్

త్రిపురారం,17జూన్,(ప్రభాతవార్త):



మత సామరస్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని శాంతి సామరస్యంతోపాటు త్యాగం సహనానికి పండుగ ప్రత్యేకత.మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో ఈద్గాల వదనద పవిత్ర బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు వేకువమున ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం అభినందనలు తెలుపుకుని ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.వారికి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు,పోలీసులు అభినందనలు తెలిపారు.బక్రీద్ పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించిన ముస్లిం సోదరులతో ఆయా దర్గాలవద్ద కోలాహలంగా కనిపించింది.

## అన్నదాన సత్రంలో వెయ్యి మంది భోజనం చేసేలా ఏర్పాట్లు

### -యాదాద్రి ఆలయ అధికారులతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):

యాదాద్రి ఆలయ అధికారులతో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధిపై భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఈ సమావేశంలో మాట్లాడారు. దర్శనం చేసుకుని బయటకు వచ్చేటువంటి భక్తులకు తాత్కాలిక షెడ్డు నిర్మాణంతో వారు ప్రశాంతంగా ఉంటున్నారని, ఈ విషయం పట్ల ఆలయ అధికారులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా మరికొన్ని చోట్ల మూత్రశాలలు ఏర్పాటు చేయాలన్నారు. స్వాతి నక్షత్రం సందర్భంగా గిరిప్రదక్షిణ చేసే వారికి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. డార్మెంటరీ హాల్‌లో పడుకునే వారి సంఖ్య ఎక్కువ ఉండేందుకు హాల్ పెంచుతున్నట్లు తెలిపారు. అన్నదాన సత్రంలో 1000 మంది భక్తులు భోజనం చేసేవిదంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దాంతో పాటు కొండపైన ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు గూడూరు టోల్ గెట్ నుండి రాయగిరి కమాన్ వరకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. మెట్ల మార్గంపై సోలార్ షెడ్ నిర్మాణం చేసి నీటి సౌకర్యంతో పాటు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆయలంలో సెక్యూరిటీ సిబ్బందిని పెంచాలని, వారికి ఒక డ్రెస్ కోడ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. దాంతోపాటు యాదాద్రిలోని పలు కూడళ్లలో స్వామివారి పేర్లతో నామకరణం చేయాలని సూచించారు.

## ఘనంగా బక్రీదు వేడుకలు



మధిరరూరల్, జూన్ 17, (ప్రభాతవార్త):

మధిర పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం బక్రీదు పర్వదిన వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే సాంప్రదాయ దుస్తులు ధరించి ఆయా గ్రామాల్లోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలువురికి సేమియాలు పంపిణీ చేశారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షునిగా రాజ్‌కుమార్



మల్లూర్‌రావు, జూన్ 17, (ప్రభాతవార్త)

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన గుగ్గిళ్ల రాజ్ కుమార్‌ను ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ మల్హర్‌రావు మండల అధ్యక్షునిగా నియమిస్తూ ఫౌండేషన్ ఛైర్మన్ అయిలి మారుతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ..తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, మండలంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా తనను నియమించిన ఫౌండేషన్ ఛైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కోటగుళ్లలో డిఎస్పీ దంపతుల పూజలు



గణపురం, జూన్ 17, (ప్రభాతవార్త)

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్లలో నిర్జల ఏకాదశి పర్వదినాన్ని పురస్క రించుకొని సోమవారం భూపాలపల్లి డిఎస్పీ అవిరినేని సంపత్ రావు విజయ దంపతులు స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. మొదట గణపతి పూజ, నందీశ్వర స్వామి వారి పూజ అనంతరం గణపేశ్వరునికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు మటం గంగాధర్ వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

కాటారం, జూన్ 17, (ప్రభాతవార్త)

కరుణకు, భక్తికి, విశ్వాసానికి, ఐక్యతకు ప్రతిరూపం బక్రీద్ అని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు గద్దం కొమురయ్య యాదవ్, సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, ఆత్మకూరి కుమార్, దుర్గారావు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## జూలై 13,14తేదీల్లో జరిగే పీవైఎల్ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి




మధిరరూరల్, జూన్ 17, (ప్రభాతవార్త):

జూలై 13,14తేదీల్లో మధిరలో జరిగే పీవైఎల్ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.అజయ్ పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాలు కొలువుదీరినాయని ప్రజలు, నాయకులకు అందని ద్రాక్ష పండ్ల లాంటి వాగ్దానాలను ఇచ్చారని, గతంలో చేసిన వాగ్దానాలు అమలుచేయకపోగా మోసం చేసి దేవుడు పంపించిన దూతనట్లు రామాలయం పేరుతో భక్తిజనంతో మళ్లీ అధికారంలోకి వచ్చి పాలనను కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూలై 13, 14తేదీల్లో జరిగే తరగతుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని వీటిని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీ.రాకేష్, జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్, నాయకులు సురేష్, సేవాలాల్, దేవా పాల్గొన్నారు.

## జిల్లా ఫారెస్ట్ అధికారులతో డిప్యూటీ సీఎం సమావేశం



మధిరరూరల్, జూన్ 17, (ప్రభాతవార్త):

మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం మండలంలోని ఇనిద్రమ్మ చెరువు ప్రాంతం, జమలాపురం టెంపుల్ ప్రాంతం, జమలాపురం అర్బన్ పార్కు, గుబ్బలమంగమ్మతల్లి పర్యాటక ప్రాంతాలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో జిల్లా ఫారెస్ట్ అధికారులు చర్చించారు. మధిర నియోజకవర్గంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతోపాటు సమీప గ్రామాల్లో ఉపాధిని కల్పించడమే ధ్యేయంగా ప్రణాళికలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్, ఎఫ్‌డీవో మంజుల, ఎఫ్‌ఆర్వో విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## 7న మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి



మధిరరూరల్, జూన్ 17, (ప్రభాతవార్త):

వరంగల్ కేంద్రంగా 30సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మాదిగల ఆత్మగౌరవ కవాతును నిర్వహిస్తున్నామని ఎంఆర్పీఎస్ నాయకులు తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో ఎంఆర్పీఎస్ జిల్లా, మండల నాయకులు కూరపాటి సునీల్‌మాదిగ, కొండూరు రాజేష్ మాట్లాడుతూ 30సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వరంగల్ కేంద్రంగా మాదిగల ఆత్మగౌరవ కవాతు జరుగుతుందని ఈ కవాతుకు ప్రతి మాదిగ బిడ్డ హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసిన దండు రమేష్

*మల్హర్‌రావు, జూన్ 17, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల విదేశీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు, భారీ పరిశ్రమల స్థాపన కోసం కృషి చేసిన మంత్రి శ్రీధర్‌బబాుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రుద్రారం రజక సంఘం అధ్యక్షుడిగా నాగరాజు



*మల్హార్‌రావు, జూన్ 17, ప్రభాతవార్త*

మండలంలోని రుద్రారం గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన పెద్దల ఆధ్వర్యంలో రజక సంఘం గ్రామ అధ్యక్షునిగా నస్పూరి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షునిగా నస్పూరి తిరుపతి, కోశాధికారిగా శ్రీరాముల ప్రశాంత్, గౌరవ అధ్యక్షులుగా శ్రీరాముల శంకర్, కార్యదర్శిగా కంచర్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా నస్పూరి సారయ్య, ముఖ్య సలహాదారులుగా జంగపెల్లి దేవేందర్, ఐటిపాముల రాము, తిరుపతి, మామిండ్ల నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కమిటీ ఎన్నికకు సహకరించిన వారందరికీ నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ జడ్పీటీసీ కుటుంబానికి పరామర్శ



*కాటూరం, జూన్ 17, ప్రభాతవార్త*

కాటారం మండల మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. కాగా సోమవారం వారి దశదిన కర్మలో బిజేపి నాయకులు చల్ల నారాయణ రెడ్డి పాల్గొని మల్లయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు తెలిపారు. వారివెంట తదితరులు ఉన్నారు.

## లైసెన్సు ఉన్న డీలర్ వద్దనే కొనుగోలు చేయండి

*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త17:*



రైతులు వారి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, యంత్రపరికరాలు వంటి వాటిని కొనుగోలు చేసేటప్పుడు కచ్చితంగ లైసెన్సు కలిగి ఉన్న డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని ఫెర్టిలైజర్స్ ఆసోసియేషన్ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు రైతులకు సూచించారు. ఎంటలు వేసిన తరువాత అనుకున్న స్థాయిలో పంట పండకపోయిన ఏవిధమైన నష్టం కలిగిన రైతు కొనుగులో చేసిన దుకాణ దారుడి వద్ద నుంచి నష్ట పరిహారం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఇదిఇలా ఉండగ కొంత మంది తన పైన ఆసోసియోషన్ పైన తప్పుడు ప్రచారం చేస్తున్నరని తాము రైతును పలాన దుకాణం వద్దనే కొనుగోలు చేయాలని చెప్పలేదని కేవలం వ్యక్తిగతంగ తనను ఇబ్బంది పెట్టెందుకు మాత్రమే ఈ తప్పుడు ప్రచారం చేయవద్దన్నారు.

## జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలి : ఇఫ్టూ




*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త17:*

ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను తక్షణమే చెల్లించాలని ఇఫ్టూ అనుబంధ గ్రామపంచాయతీ కార్మికుల సంఘంనాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగ సోమవారం జరిగిన సమావేశంలో సారంగపాణిప పాల్గొని మాట్లాడుతూ, కార్మికులకు వేతనాలురాక ఇబ్బందులు ఎదురుకుంటున్నరన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనేన పంచాయతీ కార్మికులకు న్యాయం జరుగుదన్ని ఆశిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తంచేశారు. తక్షణమే పెండిగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు వెంకన్న, నాగేశ్వరరావు, ప్రసాద్, మల్లికార్జునరావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, బిచ్చు, యశోదా, నర్సింహారావు, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మేదరి సంఘంకు దక్కిన అపూర్వమైన గౌరవం

**-త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డికి కృతజ్ఞతలు**



*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

త్రిపుర రాష్ట్ర పర్యటనకు బయలుదేరి అగర్తల సింగర్ భీల్ విమానాశయంకు చేరుకున్న మేదరి సంఘం బృందానికి రాజ్‌భవన్ నుండి సిబ్బంది వచ్చి స్వాగతం పలికి గెస్ట్‌హౌస్‌కు తీసుకెళ్లినట్లు తెలిపారు. గెస్ట్‌హౌస్ నుండి రాజ్‌భవన్‌కు చేరుకున్న బృందం గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. గవర్నర్ సంఘ ప్రతినిధులను అందరితో మాట్లాడి సమస్యలను సావదా నంగా న్నిట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు జోర్రీగల శ్రీనివాస్‌తో పాటుగా ప్యార సాని బాలరాజు, వేపూరి కృష్ణ, కె.మురళీ కృష్ణలు మేదరి కులస్థులకు ఉన్న ఇబ్బందులను వివరించినట్లు పేర్కొన్నారు. సమస్యలను ప్రశాంతంగా విన్న గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి మూడు రోజులు రాష్ట్రంలో పర్యటించిన తరువాత మళ్లీ ఒకసారి పూర్తిగా వివరాలు మాట్లాడుదామని తెలిపారని అన్నారు. అనంతరం గవర్నర్‌తో కలిసి తెలంగాణ మేదరి(మహేంద్ర) సంఘం ప్రతినిధులు రాజ్‌భవన్‌లో విందు చేయడం మేదరి జాతికి దక్కిన గొప్ప గౌరవమని వారు తెలియజేశారు. రాజ్‌భవన్‌లో అడుగుపెట్టడం దగ్గర నుండి విందు పూర్తయిన తరువాత అందరితో ఫోటోలు దిగం వరకు గవర్నర్ ప్రతి సందర్భంలో అందరినీ పలకరిస్తూ నవ్వుతూ అప్యాయంగా మాట్లాడినట్లు తెలిపారు. సంఘం ప్రతినిధులు అందరూ కలిసి, విడివిడిగా గవర్నర్‌తో ఫోటోలో దిగినట్లు తెలిపారు. 17, 18తేదీలలో బృందం పర్యటనకు సహకరించడం కోసం తెలుగు భాష వచ్చిన ప్రసాద్ అనే ప్రత్యేక అధికారిని కేటాయించినట్లు వారు తెలిపారు




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సాధరణ అకౌంట్‌ను కార్పొరేట్ అకౌంట్‌గా మార్చుకోండి : జీఎం




*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త17:*

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు వారికి ఉన్న సాధారణ బ్యాంక్ ఆకౌంట్‌ను కార్పొరేట్ ఆకౌంట్‌గా మార్చు కోవాలని ఇల్లందు ఏరియాజీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ, సాధారణ ఆకౌంట్ ద్వార కార్మికుల వర్తించే సదుపాయలు తక్కువని, కార్పొరేట్‌ఆకౌంట్‌గా మర్చుతే ప్రమాదభీమా రూ. 1.15కోట్లు వర్తిస్తుందన్నారు. సింగరేణి సంస్థ అంటే ప్రమాదాలతో కూడుకున్న, ప్రకృతికి వ్యతిరేకంగా పనిచేస్తుంటామన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకోని అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఈ భీమా ద్వార వచ్చే డబ్బులు అ కార్మికుడిపై ఆధారపడి జీవించే కుటుంబానికి ఆసరా ఆవుతుందన్నారు. ఇప్పటికై ఇంకా ఈ ఆకౌంట్ మార్చుకోనివారు ఉంటే తక్షణమే ఈ ఆకౌంట్‌ను మార్చుకోవాలన్నారు.

## ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు...



*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త17:*

త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగ ఉదయాన్ని ఈద్గాల వద్దకు చేరుకోనిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగ సందర్భంగ కుబ్బాని ఇచ్చే కార్యక్రమాన్ని ఆంనదోత్సవాల నడుమజరుపుకున్నారు. ఇదిఇలా



ఉండగ బక్రీద్‌సందర్భంగ మున్సిపల్‌శాఖ అధ్వర్యంలో ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాటు చేశారు. పండుగను పురస్కరించుకోని ముస్లీం సోదరులకు ఎమ్మెల్యే కోరంకనకయ్య శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఈద్గాల వద్దకు వెళ్ళి ప్రతి ముస్లీం సోదరుడిని కలిసి ఆలింగనం చేసుకోనిశుభాకాంక్షలు తెలిపారు. ఇదిఇలా ఉండగా బిఆర్ఎస్ నాయకుడు దిండిగాల రాజేందర్ తను అనుచరగణంలో ఈద్గాల వద్దకు చేరుకోని ముస్లీం సోదరులకు క్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

పాలకుర్తి, జూన్ 17 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంతోని ముస్లిం సోదరులు ఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు కూడా ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు సర్వర్, కార్యదర్శి ఇమామ్, కోశాధికారి బాబ్‌ఖాన్, పాలకుర్తి మండల అధ్యక్షుడు ఎండి.వహీద్, కార్యదర్శి జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, ఎండి.సలీం, గౌరవ అధ్యక్షులు అబ్బాస్ అఈ, మాజీ కోఆప్షన్ సర్వర్‌ఖాన్, రాజ్‌మహ్మద్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బక్రీద్ వేడుకలు



పాలకుర్త్, జూన్ 17 ప్రభాతవార్త :

బక్రీద్ పండుగ సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ మండల నాయకులు మహ్మద్‌యాకూబ్ తేనీటి విందు ఇచ్చారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి పాల్గొని మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ విజయేందర్‌రెడ్డి, కొడకడ్ల మండలపార్టీ అధ్యక్షులు సురేష్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, మాజీ వార్డుసభ్యుడు కమ్మగాని రమేష్, పట్టణ కార్యదర్శి పన్నీరు వెంకన్న, కమ్మగాని శోభన్‌బాబు, సలేంద్ర సందీప్, సుధాకర్ పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 17 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజార హిల్స్ రోడ్‌నెంబర్ 14 కెబిఆర్ పార్కు కు ఎదురుగా హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపీఎస్‌సీ) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సీయస్‌ఎటి) 2024-25 విద్యాసంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు 33జిల్లాలకు చెందిన నిరుద్యోగులైన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే సోమవారం నుంచి జూలై 10వరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూలై 27 రోజున ఎంపిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి ఎస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్‌లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ గౌరవ సంచాలకులు డాక్టర్ కె.జగన్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవాలని కోరారు.

## దమ్మపేటలో బక్రీద్ వేడుకలు



దమ్మపేట, జూన్ 17 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. దమ్మపేట ఈద్గాలో ఈద్‌ఉల్ అజహ్ నమాజ్‌లో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీద్ ఇమామ్ మహమ్మద్ ఫయాజ్ ప్రత్యేక నమాజ్‌ను చదివించారు. బక్రీద్ ప్రాముఖ్యను వివరించారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటి అధ్యక్షులు షేక్ దస్తగిరి, షేక్ గౌస్, షబ్బీర్, అహ్మద్, షేక్ గోరే, ఎండి వలీపాషా, అబ్దుల్ జిన్నా, బుట్టో, రహమాన్, రహీమ్, కోఆప్షన్ సభ్యులు బుడే తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయండి

## విద్యుత్‌లైన్‌లు పునరుద్ధరించండి



అశ్వారావుపేట రూరల్, జూన్ 17 ప్రభాతవార్త:

విద్యుత్‌శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలు పరిష్కారం అవుతాయని కావున ఖాళీలను భర్తీ చేయాలని కోరుతూ ఆయిల్‌ఫామ్ గ్రోవర్స్ సొసైటీ కార్యదర్శి కె పుల్లయ్య విద్యుత్ శాఖ అధికారులకు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో పాల్గొన్న ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న కరెంట్ లైన్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. వేలాది ఎకరాల్లో అనేక సంవత్సరాలుగా పామాయిల్ సాగు అవుతుండగా ప్రస్తుతం ఏపుగా పెరిగిన పామాయిల్ చెట్ల వలన నాడు నిర్మించిన విద్యుత్‌లైన్‌లు ఇప్పుడు చెట్ల కొమ్మలకు తగలడం వలన ట్రాన్స్‌ఫారంలు ట్రిప్ అవడం, మోటర్లు కాలిపోవడం జరుగుతుందన్నారు. వీటి ప్రత్యామ్నాయంగా లైన్‌లు మార్చి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యుత్, ఉద్యాన, ఆయిల్‌ఫెడ్ సంయుక్త కార్యాచరణతోనే పామాయిల్ తోటల్లో ప్రస్తుతం ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు దోహద పడుతుందని కావున అధికారులు ఆ విధంగా చర్యలు చేపట్టి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆయనతో పాటు రైతులు దండు రామరాజు ఉన్నారు.

## రెండు ఇండ్లలో చోరీ - చిప్పలపల్లిలో దొంగల బీభత్సం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో దొంగలు బీభత్సవం సృష్టించారు. వేసిన తాళాలు వేసినట్లే ఉన్నప్పటికీ గ్రామంలోని రెండు ఇండ్లలో కిలాడి దొంగలు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన గాడిచర్ల నర్సవ్వ, గాడిచర్ల నరేష్ అనే ఇద్దరి ఇండ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. వేసిన తాళాలు వేసినట్లే ఉన్నప్పటికీ ఇండ్లలోకి చొరబడ్డ దొంగలు వారి ఇండ్లలోని బీరువా తాళాలు పగలగొట్టి గాడిచర్ల నర్సవ్వ ఇంట్లో 1.85లక్షల నగదు, ఒక తులం వెండి, గాడిచర్ల నరేష్ ఇంట్లో తులం బంగారు గుండ్లు, చెవుల కమ్మలు, చిన్న చెవి కమ్మలు రెండు తులాలు, వెండి పట్టగొలుసులు రెండు జతలు, బ్రెస్‌లైట్, చిన్న పిల్లల పట్టగొలుసులు, నడుము వెండిగొలుసులను ఎత్తుకెళ్లారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని ముస్తాబాద్ ఎస్‌ఐ కే.శేఖర్ రెడ్డి తెలిపారు. కాగా చోరీ జరిగిన ఇండ్లను ముస్తాబాద్ పోలీసులు సందర్శించి, పరిశీలించారు. క్లూస్ టీం చేరుకొని వేలి ముద్రలు, ఆధారాలను సేకరించారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఆలపాటిని సత్కరించిన అత్తులూరి

దమ్మపేట,ఏజెన్సీ,జూన్,17,ప్రభాతవార్త ;



తెలంగాణ ఆయిల్ ఫామ్ ఆడ్వైజరీ కమిటి సభ్యునిగా నియమితులైన దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామనికి చెందిన ఆలపాటి రామచంద్రప్రసాద్‌ను దమ్మపేట మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు సోమవారం అల్లిపల్లిలోని రామచంద్రప్రసాద్ నివాసానికి వెళ్ళి శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ ఆడ్వైజరీ కమిటి సభ్యునిగా పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చినబాబు, ధర్మాసోతు నరేష్, ఎలామాటి బాబ్జి, పెరుమాళ్ళ కృష్ణ, మల్లవెల్లి ప్రసాద్, పందెటి దుర్గయ్య, తల్లి బోయిన హరిబాబు, నాగరాజు, అప్పన్న, వెంకటేశ్వరావు తదితరులు ఉన్నారు.

శ్రీరాముల ప్రసాద్‌కి పరామర్శ

మల్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



శ్రీరాముల ప్రసాద్ కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. సోమవారం మల్కారం గ్రామంలోని శ్రీరాముల ప్రసాద్ నివాసానికి అత్తులూరి వెంకట రామారావు వెళ్ళి పరామర్శించారు. వారి అరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకుని త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. వారితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## రెండు లక్షల పదివేల ఎల్‌ఓసి అందజేత

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన పుట్ట చంద్రయ్య మెదడు వాపు వ్యాధితో బాధ పడుతూ గత పది హేను రోజులుగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడన్న సమాచారం తెలుసుకున్న ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్ వెంటనే స్పందించి కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 2లక్షల 10వేల రూపాయల ఎల్‌ఓసిని ఇప్పించారు. ఆపదలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వెంటనే సహాయం అందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు, సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆది శ్రీనివాస్‌కు బాధితుని కుటుంబ సభ్యులతోపాటు తోట ధర్మేందర్, జంగ రాజు కృతజ్ఞతలు తెలిపారు.



# గణనీయంగా తగ్గిన.. ముడిపామాయిల్

**2.90 లక్షల టన్నుల లక్ష్యం చేరడం కష్టమేనా**

**ఫ్యాక్టరీలకు ఇప్పటికి చేరింది కేవలం 70వేల టన్నులు**

**మొన్న మే చివరికి 20వేల షార్టేజ్**

**ఆయిలియర్‌కి మిగిలింది ఇక ఐదు మాసాలే**

**వాతావరణ ప్రతికూలతలే ఇందుకు కారణమా**

**ఆందోళన పడద్దంటున్న శాస్త్రవేత్తలు**



అశ్వారావుపేట-ప్రభాతవార్త

తోటల్లో పామాయిల్ దిగుమతులు గణనీయంగా పడిపోయాయి. అశ్వారావుపేట-అప్పారావుపేట ప్రాసెసింగ్ యూనిట్ల పరిధిలో ప్రస్తుతం ఫలాన్నిచ్చే తోటలు గరిష్ఠంగా 30వేల ఎకరాల దాకా ఉన్నా గత ఏడాదితో పోల్చుకుని చూస్తే గడచిన మే నెల చివరికి 20వేల ఎఫ్ఎఫ్‌బి షార్టేజ్ రావడం ఆందోళనకలిగించేదే. ప్రతీ ఏటా నవంబర్ నుంచి అక్టోబర్ నెలల మధ్యన ఉన్న కాలాన్ని ఆయిల్‌ఫెడ్ పరిభాషలో ''ఆయిలియర్‌గా'' పరిగణిస్తారని మనకు తెలిసిందే. కాగా గత సీజన్ అంటే నవంబర్-2022 నుంచి 2023 అక్టోబర్ వరకూ సాగిన లావాదేవీలో ఎరైవల్ డాటాని గమనించినప్పుడు ఈ షార్టేజ్ తేలింది. అంటే 2023 నవంబర్, డిశెంబర్, 2024 జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే..ఈ ఐదు మాసాల్లో కేవలం 70వేల టన్నుల ముడి పామాయిల్ మాత్రమే ఫ్యాక్టరీలకు అందింది. ప్రస్తుత టార్గెట్ 2లక్షల90వేల టన్నులుగా ఉంది. అంటే ఈ ఆయిలియర్‌కి మిగిలింది ఇక కేవలం ఐదుమాసాల కాలమే. చేరాల్సింది ఇంకా 2లక్షల20వేల టన్నులు. నెలకు గరిష్ఠంగా 40వేల మెట్రిక్ టన్నులు తోటలనుంచి చేరకపోతే, మునుపెన్నడూ లేని విధంగా ఎంచుకున్న లక్ష్యం కూడా నెరవేరదు. దీంతో అనుబంధ సమస్యలు అనేకం వస్తాయని ఓ పక్క ఫెడరేషన్ కంగారు పడుతుంటే, మరో పక్క రైతాంగం గగ్గోలు పెడుతున్నది. పదేళ్ళ వయసు పైబడ్డ ముదురుతోటల్లో సయితం ప్రస్తుతం పరిశీలిస్తే కేవలం రెండువరుసల బంచెస్ మాత్రమే ఉన్నాయి. పైగా చెట్లకు వచ్చిన కొద్దిపాటి పొత్తులు కూడా పక్వానికి రావడానికి నెలలు పడుతున్నది. దీంతో ఈ సీజన్‌లో సగటు రైతుకి ఆదాయం బాగా పడిపో యింది. గత ఏడాదితో పోల్చినప్పుడు 2020-2021 నాటి లేత తోటల దిగుబడులు కూడా తోడవ్వాలి. ఆ ప్రభావం సయితం ఈ ఎరైవల్స్ మీద కనిపించడంలేదు. ముడిసరుకు లేనప్పుడు చేసేందేంలేక అశ్వారావుపేట ఫ్యాక్టరీని పడుకోబెట్టక తప్పలేదు. చాలారోజులుగా ఇది షట్‌డౌన్. ఈ ప్రాంత రైతులంతా అప్పారావుపేటకు రవాణా చేయడానికి ఆర్థికంగా అవస్థ పడుతున్నారు.



### వాతావరణ ప్రతికూలతలే కారణమా

ఈ సంక్షోభానికి వాతావరణ ప్రతికూలతలే కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గ్లోబల్ వెదర్‌ఛేంజెస్ రీసెర్చ్ కి చెందిన ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ మొన్నీమధ్య హైద్రాబాద్‌లో జరిగిన ఒక సెమినార్‌లో దీని గురించి మాట్లాడారు. ఏటా మార్చి నెలలో కురవాల్సిన వర్షం ఈ సారి మొండికేసిన కారణంగా దిగుబడులపై ప్రభావం చూపిందని, కాకపోతే వచ్చేనెల జూలై నుంచి ఆశించిన వర్షపాతం ఉంటుందని, ఈ ఏడాది చివరిదాకా తోటల్లో ఉత్పత్తులు సంతృప్తికరంగా ఉంటాయని ఆయన పేర్కొనడం గమనార్హం. ఐతే ఈ సెమినార్‌లో పాల్గొన్న తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్‌ఆయిల్‌పాం గ్రోయర్స్ సొసైటీ అధ్యక్షులు తుంబూరు. ఉమామహేశ్వరరెడ్డి సైంటిస్ట్ శ్రీనివాస్‌ని ఒక ప్రశ్న వేశారు. తెలంగాణా వ్యాప్తంగా షుమారు ఒక కోటి ఎకరాల సాగుభూమి ఉండగా, ఇందులో 20శాతం భూవిస్తీర్ణంలో పామాయిల్ వంటి ఒకే పంటను వేయాలని సర్కార్ సంకల్పించినప్పుడు గ్లోబల్ వెదర్ ఛేంజెస్‌వారి సలహాలేమైనా తీసుకున్నారా అని ప్రశ్నించారు. అంతే కాదు దీనికి కొనసాగింపుగా మహేశ్వరరెడ్డి మరో అంశాన్ని కూడా పొందుపరిచారు. పామాయిల్ ఉత్పత్తులు ముఖ్యంగా సాయల్, గ్రౌండ్‌వాటర్, వెదర్ కండిషన్‌ల సానుకూల మీదే ఆధారపడతాయి కాబట్టి, ఆ డాటా ఏదైనా మీనుంచి ప్రభుత్వం సేకరించిందా అని నేరుగా ప్రశ్నిస్తే, అదేం లేదని ఆ శాస్త్రవేత్త తన పరోక్ష సమాధానంలో చెప్పకనే చెప్పడాన్ని మనం గమనించాలి. అంటే ఐదారు వందల కోట్ల రూపాయలు వెచ్చించి చేపట్టిన "విస్తరణకు" సాంకేతిక సలహాలేవీ లేవనే దీన్నిబట్టి నిర్ధారణకు రావాల్సి ఉంటుంది. ఇది చాలా ప్రధానమైన అంశంగా చూడాలి. భవిష్యత్తులో ఇది దుష్ప్రభావాన్ని చూపకూడదనే అందరం ఆశించాలి. అశ్వారావుపేట-దమ్మపేట మండలాల్లో వచ్చిన దిగుబడులు వైరా ప్రాంతానికి వచ్చేసరికి పడిపోతాయని ఈ సెమినార్‌లో శాస్త్రవేత్తలు అభిప్రాయపడటాన్ని చూస్తే, తెలంగాణాలో పామాయిల్ విస్తరణ అనేది నేలవిడిచి సాము చేయడమేనా అనే సంశయం కలుగుతుంది. ఏనిమిదేళ్ళ వయసు వచ్చేసరికి ఎకరాకు 8నుంచి10 టన్నుల ముడి పామాయిల్ దిగుబడులు వస్తేనే తప్ప, రైతుకి ఏమీ మిగలదని, ఏదో మొక్కుబడిగా నాలుగైదు టన్నులు తీసే పరిస్థితి ఉంటే ఆ భూముల్లో అసలీ సాగు అనవసరమనే అభిప్రాయం కూడా ఉన్నది. సరే మళ్ళీ అశ్వారావుపేట-అప్పారావుపేట ఫ్యాక్టరీల దగ్గరికి వద్దాం.

మిగిలిన ఐదు మాసాల్లో టార్గెట్ లేకపోతే ఇన్నికోట్ల రైతు కష్టంతో నిర్మించిన యూనిట్లు అలంకారప్రాయంగా మారిపోవు కదా.

చూద్దాం ఏం జరుగుతుందో. సిపిఓ విక్రయాలు-మెకానికల్ విభాగాల్లో టెండర్ల కేటాయింపులు వంటి ప్రధాన అంశాలమీద త్వరలో ప్రభాతవార్త లోతైన సమాచారంతో ఆసక్తికర విషయాలు వెల్లడించనున్నది.

# అటవీ శాఖలో రక్షకులే.. భక్షకులు!

**చర్ల ప్రభాతవార్త:**

రోజురోజుకు కనుమరుగవుతున్న అడవులను సంరక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యం అవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తల సూచనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవులను కాపాడుకునేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చింది. అడవులను నరికే వారిపై కఠినమైన కేసులు నమోదు చెయ్యాలని, చట్టాలను అమలులో ఎంతటి వారినైనా ఉపేక్షించ రాదని, అడవులను రక్షించాల్సిన గురుతర బాధ్యత అటవి శాఖపై ఉందని, ఓ పక్క ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా అటవిశాఖలో పనిచేసే కొందరు ఉద్యోగుల చేసే తీరుతో ఆ శాఖకే మాయని మచ్చగా మారింది...

### -రక్షకులే.. భక్షకులు

అటవిశాఖలో పనిచేసే కొందరు ఉద్యోగులు స్మగ్లర్లు కార్పెంటర్లు ఇచ్చే ముడుపులకు ఆశపడి అడవిశాఖ రక్షకులే భక్షకులు అవుతున్నారు. ఏజన్సీ ప్రాంతంలో విరివిగా లభించే టేకు వృక్షాలపై స్మగ్లర్ల కన్నుపడింది. బహిరంగ మార్కెట్‌లో టేకు కలపకు ఉన్న డిమాండ్ ఆధారంగా చేసుకొని భారీ అక్రమాలకు పాల్పడుతున్నారు. చర్ల, వెంకటాపురం, దుమ్ముగూడెం రేంజిలో పనిచేసే అటవి శాఖలోని ఇంటిదొంగలు కాసులకు కక్కుర్తి పడి స్మగ్లర్లతో చేతులు అక్రమాలకు పాల్పడుతూ అటవి సంరక్షకులే భక్షకులుగా మారుతున్నారు..

### -కలప స్మగ్లింగ్‌లో ఇంటి దొంగల పాత్ర..

గడిచిన నాలుగు రోజుల వ్యవధిలో ఒక్కరోజులో రూ.7లక్షల విలువైన టేకు కలపను అటవిశాఖ అధికారులు పట్టుకున్నారు. జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించిన కలప అక్రమ రవాణాపై ఉన్నతాధికారులు దృష్టిసారించారు. దీంతో కలప రవాణాపై స్థానిక అధికారులు దృష్టిసారించి అక్రమ కలప రవాణాకు నిలయమైన వద్దిపేట బీట్‌పై దాడులు నిర్వహించి 15 లక్షల విలువైన టేకు కలపను పట్టుకొని రేంజి కార్యాలయానికి తరలించారు. వద్దిపేట కేంద్రంగా టేకు అక్రమ రవాణా జరుగుతుంటే ఆ బీట్‌లో పనిచేసే ఉద్యోగులకు విషయం తెలియదా..? తెలిసి ఉదాసీనంగా వదిలేసారు... అంటే అవుననే సమాధానం వస్తుంది. వద్దిపేట కేంద్రంగా సాగుతున్న అక్రమ కలప వ్యాపారంలో ఇంటిదొంగల పాత్ర ఉందని, ఆ శాఖలో పనిచేసే ఉద్యోగుల నుండే గుసగుసలు వినిపిస్తున్నాయి.

### -ఉద్యోగుల కనుసన్నల్లోనే వ్యాపారం..?

**-కలప స్మగ్లింగ్‌లో ఇంటిదొంగల పాత్ర**
**-సిబ్బంది కనుసన్నల్లోనే వ్యాపారం ?**
**-వద్దపేట కేంద్రంగా ఏం జరిగింది ?**
**-కలప రవాణాలో ఎవరి పాత్ర ఎంత ?**
**-ఇంటి దొంగలపై ఉదాసీనతా ?**
**-లోగుట్టు ఎవరికెరుక...?**

అటవిశాఖలో పనిచేసే ఉద్యోగుల సిబ్బంది దాడిచేసి పట్టుకున్నారు. ఎక్కడ నుండి వచ్చిందని ఆరాతీయగా వద్దిపేట అని తేలడంతో వెంటనే హడావుడిగా వద్దిపేటలో దాడి చేసి రూ.15 లక్షల విలువైన టేకు కలపను స్వాధీనం చేసుకున్నారు. వద్దిపేట కేంద్రంగా గత కొంతకాలంగా అక్రమ కలప రవాణా సాగుతుంటే అధికారులకు ఆ బీట్‌లో పనిచేసే విచారణ నుండి సేఫ్‌గా తప్పుకునేందుకు పన్నాగం పన్ను





కనుసన్నల్లోనే కలప అక్రమ రవాణా సాగుతుందని బహిరంగ రహస్యమే.. గతంలో చర్ల రేంజిలో పని చేసిన కొందరు ఉద్యోగులు కలప అక్రమార్కులు కార్పెంటర్లతో చేతులు కలిపి అక్రమ రవాణాకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయి. స్మగ్లర్లు కార్పెంటర్లు ఇచ్చే భారీ ముడుపులకు ఆశపడి కలప రవాణాకు సహకరించి అక్రమార్జనతో భారీ వెనకేసుకున్నారు.. దొరికితే దొంగ లేదంటే ధొర అన్న చందంగా మారింది కొందరు అటవిశాఖ ఉద్యోగుల పరిస్థితి..

### -వద్దిపేట కేంద్రంగా ఏం జరిగింది..

కలప అక్రమ రవాణాకు కేంద్ర బిందువుగా వద్దిపేట నిలిచింది.. గత కొంతకాలంగా ఇక్కడ నుండి భారీ ఎతుత్న కలప అక్రమ రవాణా సాగుతుంది. చర్లలోని లెనిన్ కాలనీ దండుపేటలో ఒక్కరోజులో రూ.7లక్షల విలువైన టేకు కలపను అధికారుల సూచనలతో ఉద్యోగులకు అక్రమ వ్యాపారం తెలియదా తెలిసి ఉదాసీనంగా వదిలేసారా... వద్దిపేట కేంద్రంగా ఏం జరిగింది అక్రమ కలప వ్యాపారంలో ఎవరిపాత్ర ఎంత అన్న కోణంలో లోతైన విచారణ జరిగితే అసలు విషయం గుట్టు రట్టవుతుంది..

### -లోగుట్టు ఎవరికెరుక...

వద్దిపేటలో దాడిచేసి పట్టుకున్న అక్రమ కలప ఎక్కడిది చర్ల రేంజి పరిధిలో వద్దిపేట ఉంజుపల్లి పూసుగుప్ప బీట్‌లో అటవిశాఖ లెక్కల ప్రకారం ఎన్ని టేకు చెట్లు ఉన్నాయి. ఎన్ని కనుమరుగైయ్యాయి. ఆ ప్రాంతాలలో ఉన్న టేకు ప్లాంటేషన్‌లో వృక్షాలు గతంలో ఉన్న లెక్కల ప్రకారం ఉన్నాయా ఎన్ని స్మగ్లర్ల వేటుకు గురైయ్యాయి అన్న లోతైన వివరాణ చేస్తే ఇంటి దొంగల గుట్టు రట్టవుతుంది.. వద్దిపేట కేంద్రంగా సాగిన కలప స్మగ్లింగ్ అటవిశాఖ సిబ్బంది కనుసన్నల్లోనే సాగినా తమ తప్పును కప్పిపుచ్చుకుని తున్నట్లు తెలిసింది. వద్ది పేట కేంద్రంగా సాగిన కలప అక్రమ రవాణాలో తమ ప్రేమ యం లేదని ఇక్కడ దొరికిన కలప అంతా ఛత్తీస్‌ఘఢ్ నుండి రవాణా అయ్యిందని అక్రమ కలపనను తామే స్వాధీనం చేసుకున్నామని, తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు తప్పుదుదారులు వెతుకుంటున్నారని తెలిసింది... అటవిశాఖ ఉన్నతాధికారులు చర్ల రేంజి పరిధిలో వద్దిపేట కేంద్రంగా సాగిన అక్రమ కలప రవాణాపై లోతైన విచారణ జరిగితే లోగుట్టు తెలుస్తుంది...



# విత్తనం మొలకెత్తేదెట్లా ..

**వేల ఎకరాల్లో విత్తనాలు వేసిన పత్తి రైతులు**

**వర్షాలకోసం రైతాంగం ఎదురు చూపులు**

**విత్తనాలు వేసేందుకు జంకుతున్న అన్నదాతలు**



**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి-ఖమ్మం**

ఖరీప్ మొదలై 16 రోజులు దాటింది. సరయిన వర్షాల్లేవ్. జిల్లావ్యాప్తంగా 40నుంచి 50వేల ఎకరాల్లో పత్తివిత్తనాలు నాటారు. వర్షాలు వెనకాడడంతో వేసిన విత్తనాలు మొలకెత్తుతాయో లేదో అని, ఆందోళన చెందుతున్నారు. మరో రెండు రోజులు ఇలానే ఉంటే మళ్ళీ విత్తనాలు కొనక తప్పదు. విత్తనాలు వేసిన వారి పరిస్థితి ఇలా ఉంటే, వేయాల్సిన రైతులు వర్షాలు ఆలస్యం కావడంతో సీజన్ దాటుతున్నదని దిగులు వ్యక్తం చేస్తున్నారు. ఈసంవత్సరపు పంటల ప్రణాళిక ప్రకారం, 5.96లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేయాల్సి ఉంది. అందులో పత్తి 2.30 లక్షల ఎకరాల్లో వేస్తుండగా, వరి 2.80లక్షల ఎకరాల్లో వేయనున్నారు. జూన్‌మాసంలో 105 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాలి. కానీ ఇప్పటిదాకా నామ మాత్రపు వర్షాలే కురిశాయి. వర్షాలు కురవాలని కొన్ని గ్రామాల్లో కప్పలకు పెళ్ళిళ్లు చేసే పరిస్థితి వచ్చింది. వర్షాకాలం మొదలై 16రోజులు గడిచినా ఆశించిన స్థాయిలో వర్షాలు పడలేదు. తొలకరి జల్లులకే విత్తనాలు వేసిన రైతులు, మొలకెత్తకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మరో రెండు రోజుల్లో గట్టి వర్షాలు కురవకపోతే ఇప్పటికే విత్తనాలు వేసిన 50వేల ఎకరాల్లోని రైతులు మళ్ళీ విత్తనాలు కొనాల్సిందే. జిల్లా వ్యాప్తంగా 5.30 లక్షల ఎకరాల్లో పంటల సాగు చేయాల్సి ఉండగా, వాటిలో ప్రధాన పంటలుగా పత్తి 2.30లక్షల ఎకరాలు, వరి 2.80లక్షల ఎకరాల్లో పండించాల్సి ఉండగా, 80వేల ఎకరాల్లో మిర్చిపంటను సాగు చేస్తున్నారు. ఇప్పటికే విస్తారంగా వర్షాలు కురవాల్సి ఉంది. కానీ జిల్లాలో అక్కడక్కడ ఒక మోస్తరు వర్షాలు కురిసినప్పటికీ అవి విత్తనాలు మొలకెత్తే స్థాయిలో కురవకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

### విత్తనాలకోసం ఇక్కట్లు :

ప్రకృతిపరంగా రైతుల ఇబ్బందులు ఇలా ఉంటే, కొందరు రైతులు విత్తనాలకోసం అగచాట్లు పడక తప్పడంలేదు. కొంతమందికి ప్రభుత్వం సరఫరా చేసే విత్తనాలు అందుతుండగా, మరికొందరు బ్లాక్‌లో కొనుక్కోక తప్పడంలేదు. ఈరెండు మూడు రోజుల్లో వరుణుడు కరుణించకుంటే, 50వేల హెక్టార్లలో వేసిన పత్తి రైతులు ఆదిలోనే తీవ్రంగా నష్టపోక తప్పదని, కొందరు పేర్కొంటున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ మునుపటి మాదిరిగానే ఆలస్యమయ్యే అవకాశం ఉన్నట్లు కొందరు అంచనా వేస్తున్నారు. వాతావరణ శాఖ వారు నాల్గురోజుల పాటు, భారీవర్షాలున్నాయని ప్రకటించారు. దీంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇలానే కొనసాగితే మాత్రం అన్నదాక ఆదిలోనే కుదేలు కావడం ఖాయమని చెప్పవచ్చు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు



**ఖమ్మం కల్చరల్ జూన్17 ప్రభాతవార్త :**

బక్రీద్ వేడుకలను ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ముస్లీంలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. త్యాగానికి ప్రతీకగా ముస్లీం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని పవిత్రంగా జరుపుకున్నారు. ఈ పండుగను ఈదుల్-అజ్‌హా అని కూడ అంటారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం జిల్‌హజ్ మాసం 10వ రోజున పొట్టేల్ ఖుర్బాని చేయడం ముస్లీంల సంప్రదాయం.ఖమ్మం గోపాలపురం, గాంధీచౌక్ ఈద్గాలో ముస్లీం సోదరులు సామూహిక ప్రార్ధనలు చేశారు. జిల్లా మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఖుర్బాని ఇచ్చి మాంసంతో చేసిన వంటాకాలను ఆరాగించారు. ముస్లీం సోదరులు శుభాకాంక్షలు,అలింగనం చేసుకున్నారు.








## పాయం మాతృమూర్తికి నివాళులు అర్పించిన తుళ్ళూరి

అశ్వాపురం,జూన్17,ప్రభాతవార్త.



పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి రాములమ్మ సోమవారం ఉదయం పరమపదించారు.ఆమె మరణవార్త తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ పొంగులేటి శీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు వేములపల్లి రమేష్ వలబోజు మురళీకృష్ణ మృతురాలి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయంకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఘనంగా బక్రీద్

పినపాక, జూన్ 17, ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా బక్రీద్ పర్వదినం సందర్భంగా సోమవారం ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పినపాక, జానంపేట, ఇ.బయ్యారం, దుగినేపల్లి గ్రామాల్లో బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఊరేగింపులగా మసీదు, ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇ.బయ్యారం, జానంపేట, పినపాక మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ధార్మికోపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్‌ను జరుపుకున్నారు. త్యాగ నిరతికి బక్రీద్ నిదర్శనమని, ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనార్టీలంతా భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకుంటున్నట్టు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దానగుణం, సేవాగుణం అలవర్చుకోవాలన్నారు. ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్‌లో భాగమైన ఖుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు.

## అవకతవకలపై విచారణ చేపట్టాలి: జన్ను రమేష్

చెన్నారావుపేట, జూన్ 17, ప్రభాతవార్త

నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వైద్య విద్యలో ప్రవేశం పొందేందుకు జాతీయ స్థాయిలో జరిగిన ప్రవేశ పరీక్షల పేపర్ లీకై అవకతవకలు జరుగడం సిగ్గుచేటన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. విద్యారంగాన్ని గాడిలోని పెట్టలేని ప్రభుత్వాలు తక్షణమే రాజీనామా చేయాలన్నారు. అవతవకలకు పాల్పడిన వారిపై క్రిమినెల్ కేసు నమోదు చేసి విద్యార్థులను న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామన్నారు.

## ఆర్ఎంపి పిఎంపిలపై దాడులను ఆపాలి

దుగ్గొండి, జూన్ 17, ప్రభాతవార్త

గ్రామాల్లో ఆర్ఎంపి, పీఎంపిలపై దాడులను ఆపాలని ఆర్ఎంపిల సంఘం మండల శాఖ అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆర్ఎంపి పీఎంపిల మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి ప్రైవేటు ఆసుపత్రులను బంద్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎంఎ, టీఎస్ఎంసి, ఎన్ఎంసిలపై దాడులకు నిరసనగా బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పాలడుగుల సాంబయ్య, కార్యదర్శి పలడుగుల జీవన్, కోశాధికారి శ్రీధర్, సహాయ కార్యదర్శి గోపగాని కిరణ్, గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి బిక్షపతి, కమిటీ సభ్యులు రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యేకు మాతృవియోగం

### - ఎమ్మెల్యే పాయంకు పలువురి పరామర్శ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17 :



పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి రాములమ్మ(85) సోమవారం ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఇంటివద్ద మృతిచెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎంపీ పోరిక బలరాంనాయక్, భద్రాచలం, ఇల్లందు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులతో పాటు అన్నిరాజకీయపార్టీలు, యూనియన్ల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రముఖులు, విలేకరులు, వ్యాపారులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే పాయం స్వగృహానికి తరలివచ్చి రాములమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఎమ్మెల్యే పాయంను వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టీయూ నూతన కమిటీ ఏర్పాటు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17 :



మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సోమవారం ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా జల్లా అశోక్, బొల్లం మల్సూర్‌లను ఎన్నుకున్నట్లు వారితో పాటు సహాయ కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా వేల్పుల జానయ్య, కోశాధికారిగా జంపాల యాకయ్యలతో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

అశ్వాపురం,జూన్17,ప్రభాతవార్త.



బక్రీద్ పండుగ వేడుకలను సోమవారం మండలంలోని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రం, అమ్మగారిపల్లి, మంచికంటినగర్‌లోని మసీదులలో ముస్లిం మతపెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎంపీపీ ముత్తినేని సుజాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య సీఐ జి అశోక్‌రెడ్డి ఎస్సైలు సురేష్ తిరుపతిరావు శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యక్తిని ఢీకొట్టిన లారీ

పినపాక, జూన్ 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని మణుగూరు, ఏటూరు నాగారం ప్రధాన రహదారి గొట్టెల గ్రామం వద్ద రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్లుతున్న వ్యక్తిపై లారీ దూసుకెళ్లింది. ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన వజ్జ వెంకటయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. కాలుపై నుంచి లారీ వెళ్లడంతో కాలు కింది భాగం నుజ్జు అయింది. స్థానికులు క్షతగాత్రుడిని 108 ద్వారా భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇ.బయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య కేసు నమోదు చేశారు.

## అంగన్వాడి సెంటర్‌లకు వస్తువుల వితరణ

నర్సంపేట, జూన్ 17, ప్రభాతవార్త



నర్సంపేట అంగన్వాడీ సెంటర్-2లో పిల్లలకు అవసరమైన కుర్చీలు, ఫ్యాన్లు, ట్యూబ్లైట్, ఆట వస్తువులతో పాటు పలు రకాల వస్తువులను చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెండెం శివానంద్ వితరణ చేశారు. ఈ సందర్భంగా శివానంద్ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్‌కు సహకారం అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి అంగన్వాడి సెంటర్లకు ప్రభుత్వం సహకారాలతో పాటు, దాతల సహకారం కూడా తప్పనిసరి అన్నారు. అంగన్వాడి సెంటర్లకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా మరింత ముందుకు వెళ్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ టీచర్ గొర్రె రాధ, పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి, పాలడుగుల రాంబాబు, పుల్లూరి రాజుగౌడ్, గడ్డమీది సతీష్, రామగోని సౌందర్య, హెల్పర్ కమితతో పాటు అంగన్వాడీ పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

చెన్నారావుపేట, జూన్ 17, ప్రభాతవార్త



ముస్లింలకు అతి పవిత్రమైన బక్రీద్ పండుగ(ఈదుల్ జుహా) వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకునా్రు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్దకు చేరుకున్నారు. అనంతరం మత పెద్దలు ఖురాన్‌లోని ప్రవచనాలను ఉపదేశించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తదనంతరం ముస్లింలు తమ ఆరాధ్య దైవమైన అల్లాను స్మరించుకుంటూ సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక నమాజ్‌ను చేశారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుసుకున్నారు. సాయంత్రం వేళలో గొర్రెల, మేకలను బలిచ్చి కుర్బాని మాంసాన్ని పేదలకు, బంధువులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సంఘాల మండల అధ్యక్షుడు మమహ్మద్ అయ్యూం, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, వహీద్, జావిద్, ఇజాజ్, అహ్మద్, ఖయాజ్, హయాజ్, అంకూస్, బాషా, యాకుబ్ పాషా, రజాక్, ఫయాజ్, అన్వర్, నిజాం, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవహింస చేసిన వారిపై కేసు నమోదు

ఖానాపురం, జూన్ 17, ప్రభాతవార్త

మండలంలోని బుదరావుపేట గ్రామంలో సోమవారం జీవహింస చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బుదరావుపేట గ్రామానికి చెందిన జాన్ హుస్సేన్ అనే వ్యక్తి ఇంటి వద్ద వద్ద జీవాలను ఎలాంటి అనుమతులు లేకుండా మరో నలుగురు వ్యక్తులతో కలిసి కట్ చేస్తున్నారన్న సమాచారం మేరకు వెళ్లగా వారిని పట్టుకొని గ్రామపంచాయతీ సెక్రటరి రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

కురవి,జూన్17,ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని విద్యుత్‌శాఖ ఏడిఏ రమేష్ అన్నారు. సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికంగా వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌ఇన్‌స్పెక్టర్ జెపి రావు, లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, సిబ్బంది తిరుపతి, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్రలను సమష్టిగా ఎదుర్కొంటాం
- బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని





కొత్తగూడెం, జూన్ 17 - (ప్రభాతవార్త): మత సామరస్యానికి, త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని సోమవారం పట్టణ పరిధిలోని బోడగుట్ట, రుద్రంపూర్ ఈద్గా, మసీదుల్లో జరిగిన ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య భారతదేశంలో అన్ని పండుగలకు కులమతాలకు అతీతంగా జరుపుకోవడం హర్షనీయమని అన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతీ ఒక్కరూ సామరస్య బావాలతో కలిసి మెలిసి జీవించాలని, తద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పాలన్నారు. పేద, ధనిక తారతమ్య లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకుకోవాలని, పండుగలు జరుపుకునే స్థితిలో లేని పేదలకు తమవంతు కర్తవ్యంగా తోడ్పాటును అందించి పండుగ వేడుకల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమని అన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ముస్లీం మైనార్టీలను దేశద్రోహులుగా ముద్రిస్తూ వెలివేసే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకునే నీచ రాజకీయాలకు పాల్పడుతోందని, ఈ కుయుక్తులను కలిసికట్టుగా తిప్పికొట్టాలని, 3.0 మోడీ ప్రభుత్వంలో మరింత ప్రమాదం ఏర్పడబోతుందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, నయీం ఖురేషి, ఫారూక్ యజ్దాని, అమీర్, అన్వర్, సాదిక్ హుస్సేన్, ఖలీల్, ఖమర్, ఇబ్రహీం, ఆయుబ్, ఇక్బాల్, అబ్దుల్ రబ్, గౌస్, షమీ ఉల్లా, బషీర్, ఆబీద్, యాసిన్, ఇస్మాయిల్, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, యూసుబ్, జహీర్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సీనియర్ న్యాయవాది సోమిరెడ్డికి బార్ ఘన నివాళి



కొత్తగూడెం లీగల్, జూన్ 17 - (ప్రభాతవార్త): కొత్తగూడెం కోర్టుల్లో గత 30 సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ నిన్న మృతి చెందిన నిమ్మల సోమిరెడ్డి భౌతిక కాయానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. వామపక్ష రాజకీయాల్లో పనిచేసిన సోమిరెడ్డి క్రియాశీలక పాత్ర పోషించారని, ఆ తర్వాత న్యాయవాదిగా స్థిరపడ్డారన్నారు. న్యాయవాదిగా ఉన్న సోమిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో నాటి ఎమ్మెల్యే రాంరెడ్డి వెంకటరెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉన్నారని గుర్తు చేశారు. అనుభవం ఉన్న ఒక సీనియర్ న్యాయవాదిని కోల్పోవడం బాధా కర మన్నారు. సంతాపం తెలిపిన వారిలో తోట మల్లేశ్వరరావు, ఎంఎస్ ఆర్ రవిచంద్ర, గాజుల రాంమూర్తి, సుధాకర్‌రావు, పరుషోత్తంరావులు ఉన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



కొత్తగూడెం, జూన్ 17 - (ప్రభాతవార్త): బక్రీద్ పండుగను పురస్కరించుకొని కొత్తగూడెంలోని బోడగుట్ట ఈద్గాహ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముస్లీం



మైనార్టీ రాష్ట్ర నాయకులు నయీం ఖురేషిలు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు ఈద్గాహ్ అధ్యక్షుడు ఉమర్ ఫారూక్, అబ్దుల్ రబ్, ఆబీద్ హుస్సేన్, ఈద్గాహ్ వైస్ ప్రెసిడెంట్ అమీర్ ఖాద్రి, మాజీ కౌన్సిలర్ మహ్మద్ యూసఫ్, అన్వర్, ఉర్దూఘర్ వైస్ ప్రెసిడెంట్ జుబైర్, సెక్రటరీ మహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపిక్‌డే రన్‌లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటాలి

- టీషర్ట్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 17 - (ప్రభాతవార్త): క్రీడాకారులు, యువకులు ఒలంపిక్ డే రన్‌లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ నెల 23వ తేదీన అంతర్జాతీయ ఒలంపిక్‌డే సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకు జరిగే ఒలంపిక్ డే రన్ టీషర్ట్స్‌ను ఆయన తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... యువత క్రీడలవైపు తమ దృష్టి ఉంచాలని, ఒలంపిక్స్‌లో మన దేశానికి ప్రాతినిధ్యం వహించి మెడల్ సాధించడానికి నిరంతరం క్రీడల వైపు కృషి చేయాలని, ఒలంపిక్స్ క్రీడల్లో మన దేశం తరుపున పాల్గొనడం గొప్ప అనుభూతిని ఇస్తుందని అన్నారు. ఈ ఒలంపిక్ డే రన్ చేయుడం ద్వారా ప్రతీ క్రీడాకారుడు విద్యార్థి ఒలంపిక్స్ క్రీడల వైపు చిన్న తనం నుంచి స్ఫూర్తి పొంది మంచి క్రీడాకారులుగా మారుతారని ఆశించారు. జిల్లాలోని ప్రతీ ఒక్కరూ ఈ ఒలంపిక్ డే రన్‌లో పాల్గొని ఒలంపిక్ క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు. ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహీధర్, బరిగెల భూపేష్, జాన్సన్ సుధాకర్, ఇల్లుటూరి ప్రవీణ్, నాగేందర్, పీఈటీలు అక్బర్, ఇందు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక్ బక్రీద్





కొత్తగూడెం, జూన్ 17 - (ప్రభాతవార్త): త్యాగానికి ప్రతీక ముస్లీం సోదరులు జరుపుకునే పండుగ బక్రీద్ అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. సోమవారం బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బోడగుట్ట వద్ద జరిగిన ప్రత్యేక నమాజ్‌లో పాల్గొని ముస్లీంలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లీంలకు దిశానిర్దేశం చేసేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు బయపడకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలనే గొప్ప సందేశాన్ని ఈ పండుగ అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, వంగా రవిశంకర్, తడికమళ్ల దిలీప్, గుగులోత్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నేడు ఆలయంలో హుండి లెక్కింపు

కొత్తగూడెం టౌన్, జూన్17 - (ప్రభాతవార్త): శ్రీ విజయవిఘ్నేశ్వరస్వామి ఆలయం, కొత్తగూడెంలో హుండి లెక్కింపును చేపడుతున్నట్లు ఆలయ మేనేజర్ సులోచన తెలిపారు. ఈనెల 18న (మంగళవారం) ఉదయం 9గంటలకు ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకల హుండిని లెక్కించి వివరాలను వెల్లడిస్తామన్నారు.

## మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంప్

కొత్తగూడెం సింగరేణి, జూన్17 - (ప్రభాతవార్త): సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) బలరామ్ ఆదేశాల మేరకు సంస్థ ఉద్యోగులు వారి కుటుంబసభ్యుల్లో 45సంవత్సరాల వయస్సు పైబడిన మహిళలకు ఈనెల 19న ఉదయం 8 నుంచి సాయంత్రం 5గంటల వరకు కేసీఓఏ క్లబ్‌లో బెస్ట్ స్క్రీనింగ్ క్యాంప్ (క్యాన్సర్ గుర్తింపువరీక్షలు)ను నిర్వహిస్తున్నట్లు సింగరేణి ప్రధానాసుపత్రి వైద్యాధికారి తెలిపారు. బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు చేయించుకునే మహిళలు ఈనెల 18లోపు సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లోని 3వనంబర్ వార్డులో పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు.

# సింగరేణి ఉద్యోగులకు ఈపీ ఆపరేటర్ ఎంపిక పరీక్షలు

కొత్తగూడెం సింగరేణి, జూన్17 - (ప్రభాతవార్త): సింగరేణి సంస్థలో అంతర్గత ఉద్యోగులను ఈపీ ఆపరేటర్లుగా నియమించడానికి ఎంపిక పరీక్షలను నిర్వహిస్తున్నట్లు జీఎం పర్సనల్, వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ బీఆర్ దీక్షితులు తెలిపారు. అభ్యర్థులకు జూన్ 18 నుంచి 21 వరకు ఎంపిక పరీక్షలుంటాయన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో 1705 మందికి కాల్‌లెటర్లను పంపించామన్నారు. వీరికి డ్రైవింగ్ పరీక్షను నిర్వహించి దానిలో ఉత్తీర్ణులైన వారికి ఈనెల 30న సింగరేణి మహిళా కళాశాలలో రాత పరీక్షను నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు సాధించిన మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, స్థానిక అభ్యర్థుల రిజర్వేషన్ల ఆధారంగా ఈపీ ఆపరేటర్ ఖాళీలను భర్తీ ఉంటుందన్నారు. ఎంపికలు కంప్యూటర్ ఆధారంగానే ఉంటాయని, మానవ ప్రమేయం ఉండదన్నారు. డ్రైవింగ్ పరీక్షను మొత్తాన్ని వీడియో తీయిస్తామన్నారు. అభ్యర్థులు దళారుల మాటలు, పుకార్లను నమ్మి మోసపోవద్దన్నారు. అక్రమాలను విజిలెన్సు అధికారులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని ప్రకటనలో కోరారు.

-డ్రైవింగ్ పరీక్షలను నిర్వహణ షెడ్యూల్‌

ఏరియా డ్రైవింగ్ పరీక్షను నిర్వహించే ప్రదేశం తేదీలు

కొత్తగూడెం రీజియన్ ఆచార్య జయశంకర్ మైదానం, గౌతంపూర్ కొత్తగూడెం జూన్18 నుంచి 19వరకు . ఆర్‌జీ-1

జవహర్ లాల్ నెహ్రూ మైదానం ఆర్‌జీ1 జూన్18-20వరకు ఆర్‌జీ2, ఆర్‌జీ3అండ్ఏపీఏ రాణి రుద్రమదేవి స్టేడియం, సెంటినరీ కాలనీ ఆర్‌జీ3 జూన్18-20వరకు భూపాలపల్లి డా.బీఆర్.అంబేద్కర్ స్టేడియం, సెంటినరీ కాలనీఆర్‌జీ3 జూన్18-19వరకుశ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం, శ్రీరాంపూర్ జూన్ 18- 21 వరకు మందమర్రి, బెల్లంపల్లి ఎస్‌సీహెచ్, స్కూల్ గ్రౌండ్స్, మందమర్రి జూన్18-19వరకు

# మూకమామిడి ప్రాజెక్టును సందర్శించిన కేవీ రంగాకిరణ్





**పాల్వంచ, జూన్ 17 - ప్రభాతవార్త:**
జిల్లాలోని ములకలపల్లి మండలంలోని మూకమామిడి ప్రాజెక్టును బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ ప్రాజెక్టు సుమారు 45 సంవత్సరాల క్రితం అప్పటి 160 మిలియన్ క్యూబిక్ పిట్ సామర్థ్యంతో అప్పటి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మించిందని అన్నారు. ఈ ప్రాజెక్టు కింద సుమారు పది గిరిజన గ్రామాలకు వ్యవసాయ అవసరాలు తీరుతాయని అన్నారు. ఈ ప్రాజెక్టు సుమారు 378 ఎకరాల్లో విస్తరించి ఉందని, ఈ ప్రాజెక్టు వర్షాధారిత ప్రాజెక్టు అని, మూకమామిడి ప్రాజెక్టు పూర్తిగా నిండితే అలుగు ద్వారా సుమారు 15,570 క్యూసెక్కుల నీరు వెళ్తుందని, ఈ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా గిరిజన ప్రాంతాలైన 10 గ్రామాలకు నీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 3260 ఎకరాల సాగు జరుగుతుందని, దానిలో 13 నుంచి 1400 ఎకరాలు వరి సాగు, మిగిలిన సుమారు 1800 ఎకరాలు పల్లి, బొబ్బర పంటలు పండుతాయని అన్నారు. ఈ ప్రాజెక్టు బాగోగుల కోసం గత ప్రభుత్వం 2019 సంవత్సరంలో సుమారు రూ.9 కోట్లు మంజూరు చేసిందని, దానిలో రూ.6 కోట్ల పనులు పూర్తయ్యాయని అన్నారు. ఇంకొక మూడు కోట్ల పనులు చేయాల్సి ఉందని, అదే విధంగా ఈ ప్రాజెక్టు నుంచి కుడి, ఎడమ కాలువకు నీరు పోయే మార్గం దగనగర గేట్లకు సంబంధించిన మిషనరీస్ మొత్తం శిధిలావస్తలో ఉన్నాయని, అందువల్ల ప్రాజెక్టులోని నీరు మొత్తం అవసరం ఉన్నా లేకున్నా అందువల్ల ప్రాజెక్టులోని నీరు మొత్తం అవసరం ఉన్నా లేకున్నా ఈ రెండు కాలువల ద్వారా నీరు ఎప్పుడు బయటకు పోతుందని, తద్వారా రైతులకు అవసరం ఉన్నప్పుడు నీరు ఉండటం లేదని అన్నారు. ఈ ప్రాజెక్టు కట్టినప్పటి నుంచి పైనున్న వాగుల ద్వారా నీటితో పాటు ఈ ప్రాజెక్టులోకి మట్టి కూడా భారీ ఎత్తున చేరుతోందని అన్నారు. సుమారు ఈ ప్రాజెక్టులో రెండున్నర లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక తీయాల్సిన అవసరం ఉందని, ఈ ప్రాజెక్టు పేరుకు మాత్రమే ప్రాజెక్టు కానీ ఇది ఒక పెద్ద చెరువు9 లాగా ఉందని, కాబట్టి టెక్నికల్‌గా ప్రాజెక్టులో మట్టి తీసే పద్ధతి లేకున్నా ఈ మూకమామిడి ప్రాజెక్టు ఒక పెద్ద చెరువులాగా ఉంటుందని, ఇరిగేషన్ శాఖ రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టులో కనీసం రెండు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తోడేస్తే ఈ ప్రాజెక్టు ఎప్పుడు నిండుగా ఉంటుందని, తద్వారా ఈ ప్రాజెక్టు దిగువన ఉన్న సుమారు 10 గిరిజన గ్రామాల్లో వ్యవసాయ అవసరాలు తీరుతాయని అన్నారు. అదే విధంగా ఈ ప్రాజెక్టులో కట్టిన వంతెన ప్లిర్లు సేఫ్టీ పైపులు మొత్తం కూడా శిధిలావస్తకు చేరుకుంటున్నాయని, భవ్యిత్తులో ఇవి కూలిపోయే ప్రమాదం ఉందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి సంబంధిత ప్రభుత్వ అధికారులతో నివేదికలు తెప్పించుకొని ఈ ప్రాజెక్టుకు అవసరం ఉన్న అన్ని పనులు చేయాలని, బీజేపీ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం కూడా అడవిలో ఉండటంతో పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్టు లాగా పర్యాటక ప్రాంతం చేస్తే బాగుంటుందని, గతంలో కూడా స్థానిక అధికారులు సుమారు 20 కోట్లతో కూడిన ప్రతిపాదనలు గత ప్రభుత్వాలకు నివేదించడం జరిగిందని, అయినా సరే గత ప్రభుత్వాలు ప్రస్తుత ప్రభుత్వం ఆలోచన చేయడం లేదని, అయినా సరే గత ప్రభుత్వాలు ప్రస్తుత ప్రభుత్వం ఆలోచన చేయడం లేదని అన్నారు. ప్రాజెక్టు పర్యాటక ప్రాంతంగా అభివృదినద చెందాలంటే తక్షణమే ప్రభుత్వం రూ.50 కోట్లు మంజూరు చేసి ఈ మూకామామిడి ప్రాజెక్టుని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరుతున్నామని అన్నారు. ఈ ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందితే స్థానిక గిరిజన గ్రామాలు, గిరిజనులు ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన పనులకు, ఈ ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి అవసరమైన వనరులను ఈ ప్రభుత్వం మంజూరు చేసేదాకా రెండు మూడు రోజుల్లో ఇరిగేషన్, పర్యాటకశాఖ బీజేపీ తరపున ఈ సమస్యను మొత్తం కూడా వారి దృష్టికి తీసుకుపోయి ఈ ప్రాజెక్టుకు సంబంధించి నీటి నిల్వ వ్యవహారంగాని, మూకమామిడి ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల మరమ్మతులు కానీ అదే విధంగా అలుగు, తూము ప్రాజెక్టులో ఉన్న వంతెన మరమ్మతుల కోసం సంబంధిత జిల్లా, రాష్ట్ర అధికారులకు సంబంధిత మంత్రులకు బీజేపీ ఆధ్వర్యంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయనున్నామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అభివృద్ధి పర్యాటక పనులను ఈ పాలకులు పూనుకోకపోతే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలను కలుపుకొని భారీ ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల ఐలయ్య, బిజ్జం శ్రీనివారెడినడ, కేశగాని శ్రీనివాస్‌గౌడ్, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, రాయుడు నాగేశ్వరరావు, భూక్యా రాజేష్, పోలోజు క్రాంతి, రాపాక రమేష్, కటికల రంజిత్, గుగులోత్ శంకర్, శనగపాటి సీతారాములు, మాదారపు లక్ష్మణ్, నరేందర్, కమురుద్దీన్, తోట వెంకటేశ్వ్రర్లు, పొన్నూరు భానుతేజ, పూనెం నవీన్, వట్టెం వంశీ, అనంతుల విజయ్, రింగు పవన్, జర్పుల శివ, ఎర్రంశెట్టి శివ, జాటోత్ రవిలు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో ఘనంగా బక్రీద్ వేడుకలు



**జూలూరుపాడు, జూన్ 17 - ప్రభాతవార్త:**
బక్రీద్ పర్వదినం వేడుకలను సోమవారం మండలంలోని ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు



తెలిపారు. జామా మసీద్ మౌలానా షేక్ ఆరీఫ్, పాపకొల్లు మసీద్ మౌలానా మహ్మద్ ఖలీల్ రెహమాన్ ఆధ్వర్యంలో నమాజ్ చేశారు.

## దారా రమేష్ ఘన విజయం సాధించడం పట్ల హర్షం



**జూలూరుపాడు, జూన్ 17 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో అధ్యక్షుడిగా దారా రమేష్ ఘన విజయంసాధించడం పట్ల జూలూరుపాడు మండల ఆర్యవైశ్య సోదరులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెండ్యాల విజయభాస్కర్ పూలమాలలు వేసి శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రెండు సంవత్సరాల పదవీ కాలంలో సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, సభ్యత్వ నమోదును పెంచాలని, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. దారా రమేష్ విజయాన్ని కాంక్షిస్తూ జూలూరుపాడులో బాణసంచా కాల్చి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలరావు, నాగమణి, పెండానయల రామనరసింహారావు, పెండ్యాల కృష్ణమూర్తి, తొండెపు సత్యనారాయణ, కొదుమూరి మల్లికార్జున్‌రావు, కొదుమూరి కోటేశ్వరరావు, వందనపు కమలాకర్‌రావు, తొండెపు సుబ్బారావు, పెండ్యాల ప్రసాద్‌రావు, ఉడతా పూర్ణచందర్‌రావు, కొదుమూరి భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ పర్వదినం: కొత్వాల





**పాల్వంచ, జూన్ 17 - ప్రభాతవార్త:**
త్యాగానికి, కరుణకు, భక్తికి, విశ్వాసానికి, ఐక్యతకు ప్రతీక బక్రీద్ అని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లింల పవిత్ర పర్వదినం బక్రీద్ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని ఇందిరానగర్‌లోని ఈద్గా వద్ద సోమవారం నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల ముస్లీం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు. ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. తమకున్న దాంట్లో కొంత ఇతరులకు పంచిపెట్టే స్ఫూర్తిని బక్రీద్ చాటిచెప్తుందని అన్నారు. పేద, ధనిక, తారతమ్యాలు లేకుండా రాగద్వేశాలకు అతీతంగా ముస్లీంలు ఈ పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, చాంద్‌పాషా, దస్తగిరి, బాషా, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, వై.వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారీ, భూక్యా గిరిప్రసాద్, కందుకూరి రాము, వాసుమల్ల సుందర్‌రావు, పులి సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పర్వదినం



**చంద్రుగొండ, జూన్ 17 - ప్రభాతవార్త:**
మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం బక్రీద్ పండుగను ముస్లీంలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముస్లీం మత పెద్దలు బక్రీద్ పండుగ గురించి వివరించారు. ప్రార్ధనల అనంతరం ముస్లీం సోదరులకు ఇతర కులాలకు చెందిన వారు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## అరుంధతీ రామ్ ప్రాసిక్యూషన్‌ను వెంటనే రద్దు చేయాలి




**చంద్రుగొండ, జూన్ 17 - ప్రభాతవార్త:**
అరుంధతీ రామ్ ప్రాసిక్యూషన్‌ను వెంటనే రద్దు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఎస్‌కే ఉమర్ అన్నారు. ప్రముఖ రచయిత, ప్రజల సంక్షేమ గొంతు విప్పి మేధావి అయిన కవి, రచయితను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 14 సంవత్సరాలు కేసును ప్రాసిక్యూషన్ అనుమతి ఇచ్చి అరెస్టు చేసే ప్రయత్నాలు చేయడం సరైంది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు వరికూటి వెంకట్రావ్, కొండపనేని సత్యనారాయణ, తేజావత్ భీముడు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్‌గా వెంపటి రంగారావు



వైరా, జూన్17,ప్రభాతవార్త:
స్థానిక కెవిసిఎం కాలేజి దగ్గర గణేష్ నగర్‌లో ఉన్న వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్‌గా వెంపటి రంగారావును కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రటరీగా మాదినేని లక్ష్మణ్‌రావు, కోశాధికారిగా రంగా సత్యనారాయణ, మందిర కమిటీ గౌరవ అధ్యక్షులుగా పుప్పాల అనంతరామయ్య, కార్యవర్గ సభ్యులుగా పోలా వేణు, రేచర్ల పుల్లయ్య, తోట నాగేశ్వరరావు, మోదుగు లక్ష్మయ్య, మాడపాటి వెంకటి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కట్ల రంగారావు, మదినేని దుర్గాప్రసాద్, కట్ల సంతోష్, మిట్టపల్లి రాఘవరావు, రాము, నల్లమోతు లక్ష్మీనారాయణ, రేచర్ల నాగేశ్వరరావు తదితరులు కార్యవర్గాన్ని ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ వినియోగదారులు ఆన్‌లైన్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



పాలకుర్తి, జూన్ 17 ప్రభాతవార్త :
పాలకుర్తి మండలకేంద్రంలో ఫోర్‌మెన్ వీర్యానాయక్, లైన్‌మెన్ రమేష్ తో కలిసి బిల్లు కలెక్షన్లను పర్యవేక్షించారు. వినియోగదారులకు రశీదులు రాసిస్తూ మాన్యువల్ బిల్లులు వసూలు చేసే పద్ధతికి స్వస్తి పలికామని, ప్రస్తుతం ఆన్‌లైన్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సమస్యలు ఫోన్ ద్వారా ఆన్‌లైన్ పేమెంట్ చేయవచ్చునన్నారు. ఐతే ప్రస్తుతం నూతనంగా విద్యుత్ లైన్‌మెన్‌లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేకంగా ఐడీలు అందించి ప్రింట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మాన్యువల్ వచ్చే రశీదులతో తప్పులు జరిగే అవకాశం ఉంటుందని, ప్రస్తుతం మొబైల్ పేమెంట్ విధానంతో ఎలాంటి తప్పులకు అవకాశం ఉండదని, వినియోగదారుల నుంచి ఎప్పుడైనా ఎక్కడైనా ఆన్‌లైన్ పేమెంట్‌తో బిల్లులు వసూలు చేయవచ్చునన్నారు. ఆర్‌సీ లక్ష్మణ్, సోమన్న పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 17 ప్రభాతవార్త :
బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో కాకతీయ కళాతోరణాన్ని తెలంగాణ రాజముద్ర నుంచి తొలగించడాన్ని నిరసిస్తూ జూన్ 1వ తేదీన చేసిన కార్యక్రమానికి గాను పోలీసులు అక్రమంగా కేసు నమోదుచేసి అరెస్టు చేసి సొంత పూచికత్తులపై విడుదల చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా బీఆర్ఎస్‌వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదని, ప్రజాస్వామ్య యుతంగా చేసిన నిరసనకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని, ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని, కాకతీయ కళాతోరణంపైన మాట్లాడే స్వేచ్ఛ ఇక్కడి ప్రజలకు లేదా అని ప్రశ్నించారు. కాకతీయ కళాతోరణం జోలికి వస్తే ఊరుకునేది లేదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రెండులక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగులకు ప్రశంసపత్రాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలుగా ప్రచారం చేసుకుంటున్నారని, ఇంటర్వ్యూలో సైతం సీఎం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్ వచ్చే వరకు బీఆర్ఎస్‌వి విద్యార్థి విభాగం పోరాటం చేస్తుందన్నారు. విద్యార్థి నాయకులు బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్యకిరణ్, రూరల్ జిల్లా కోఆర్డినేటర్ పిల్లల నాగరాజ్, బీఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామిలను అరెస్టుచేయగా వారు సొంత పూచికత్తుపై విడుదలయ్యారు. విద్యార్థి నాయకులకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్‌పార్టీ లీగల్‌సెల్ అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షులు కిరణ్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

## మైనార్టీ నాయకులు ఎస్‌కె గౌసుద్దీన్

కారేపల్లి, జూన్ 17, ప్రభాతవార్త :



దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతీ మానవుడు నిస్వార్ధ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని జిల్లా మైనార్టీ నాయకులు ఎస్‌కె గౌస్ ఉద్దీన్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా బక్రీద్ పర్వదినం కారేపల్లి మండల ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిఆపరు. త్యాగానికి సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. సమాజహితం కోసం ప్రతీ ఒక్కరూ దాన, సేవ గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. దైవ ప్రవస్త త్యాగాన్ని స్మరిస్తూ ధనిక, పేద తేడా లేకుండా ప్రతి ఒక్కరు సహాయ సహాకారాలు అందించుకోవాలని తెలిపారు.

# వర్షాల రాక కోసం గ్రామ దేవతలకు పూజలు

## ముఖం చాటేసిన వరుణుడి కోసం రైతులు నిరీక్షణ

## ఆందోళన చెందుతున్న రైతు సోదరులు





కారేపల్లి, జూన్ 17, ప్రభాతవార్త :
ప్రస్తుత వ్యవసాయ సీజన్ ప్రారంభ క్రమంలో మే నెలలో భారీ వర్షాలు కురిసిన క్రమంలో మండల వ్యాప్తంగా రైతులు తమ చేలు, పొలాలు దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు సిద్దం చేశారు. ఈ క్రమంలో మండలంలోని అనేక ప్రాంతాల్లో రైతులు పత్తి విత్తనాలు వేయడంతో పాటు వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు. అయితే కొన్ని ప్రాంతాల్లో పత్తి విత్తనాలు మొలకెత్తడంతో పాటు మరికొన్ని గ్రామాల్లో పత్తి విత్తనాలు నాటారు. కాగా గత కొన్ని రోజులుగా వర్షాలు



కురవకపోవడంతో గ్రామాల్లో రైతులు వర్షాల రాక కోసం గ్రామ దేవతలకు పూజలు చేస్తున్నారు. ముఖం చాటేసిన వరుణ్ణి రాకకోసం నిరీక్షిస్తున్నారు. ఇకపోతే పొలాలను దుక్కి దున్ని తొలకరి వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులకు వాన దేవుడు కనికరించలేదు. వర్సాల కోసం రైతులకు ఎదురుచూపులు చూస్తున్నా జూన్ నెలంతా గడిచి పోతుంది. ఈ నెలలో



అనుకున్న స్థాయిలో వర్షాలు పడడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. వరుణ దేవుడి రాకకోసం రైతులు ఆత్రుతగా ఎదురుచూస్తూ కలత చెందుతున్నారు. నెల రోజులుగా ఆశించిన వర్షాలు లేకపోవడంతో మండల వ్యాప్తంగా గ్రామాల్లో వారం రోజులుగా వరుణ దేవుడికి పూజలు చేస్తున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీఠ



కారేపలి, జూన్ 17, ప్రభాతవార్త :
మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తోందని కారేపల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయ (సంత) చైర్మన్ అడ్డగోడ ఐలయ్య సోమవారం పేర్కొన్నారు. కారేపల్ల మండలం గుట్ట కింద గుంపు గాజులతండాలో ఉప సర్పంచ్ ఉషాగౌస్ పాషా ఇంటిలో బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.... త్యాగం, అంకితభావం, విశ్వాసానికి ప్రతీక అని స్వార్ధం, అసూయ, రాగద్వేషాలు లేని త్యాగ నిరతిని వ్యాపింప చేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రవైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాందాస్ నాయకత్వంలో కారేపల్లి మండలం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని సేమియా, మిఠాయిలు సేవించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉషా గౌస్ పాషా, మైనార్టీ నాయకులు గౌస్ పాషా, షబ్బీర్, మహమ్మద్ పాషా, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

## ఈద్గా మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు



కారేపల్లి, జూన్ 17,, ప్రభాతవార్త :
కారేపల్లి మండల పరిధిలో భక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లీం మైనార్టీ పెద్దల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్ళి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకున్నారు. అనంతరం జామే మసీద్ అధ్యక్షులు మునీరుద్దీన్ మాట్లాడుతూ.... త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనార్టీలందరూ భక్తి శ్రద్దలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దానగుణం, సేవాగుణం అలవర్చుకోవాలని తెలిపారు. పండుగ సందర్భంగా ముస్లీం సోదరులు ఒకరినోకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. బక్రీద్ విశిష్టతలో బాగమైన ఖుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు. జామే మసీద్ ఉపాధ్యక్ష/లు షేక్ షఫీ, కార్యదర్శి ఎండి యాకుబ్ అలీ, కోశాధికారి సర్దార్, సలహాదారు శంషుద్దీన్, జానీ, ముస్లీం మత పెద్దలు ఎస్‌కె అబ్దుల్‌మతిన్, తాజుద్దీన్, ఎండి అనీఫ్, బాబుమియా, మహమ్మద్ పాషా, అతిక్, షారుక్, ముబీన్, తోహిద్, ఇలియాస్, షబ్బీర్, షేక్ మజీద్‌పాషా, అయూబ్, అజ్మత్ తదతరులు పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి



*కల్లూరు, జూన్ 17, ప్రభాతవార్త*

బక్రీద్ పండుగను పురస్కరించుకుని కల్లూరు మండల పరిధిలోని కప్పలబంధం గ్రామంలోని మసీద్ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముస్లిం సోదరులను కలుసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ రేష్మ నివాసంలో ముస్లిం సోదర సోదరీమణులను కలుసుకుని అందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్‌రావు, ప్రభాకర్ చౌదరి, కృష్ణారెడ్డి, తురాబలి, బొప్పన శ్రీనాధ్, పసుపులేటి శ్రీనివాసరావు, గోపిరెడ్డి, ఎంపిటిసి సుబ్బారావు, శ్రీను, ఉబ్బన శ్రీనివాసరావు, షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లో మట్టి తీయండి

### - పంటలకు సాగు నీరు ఇవ్వండి...

### - అధికారులను వేడుకుంటున్న రైతులు..



*సత్తుపల్లి, జూన్ 17, ప్రభాతవార్త*

సాగు నీటి ఆధారం లేని వేంసూరు మండల రైతాంగానికి పంటలు సాగు చేయటం కష్టతరంగా మారింది. వేసిన పంట చేతికందేంత వరకు సాగు నీరు కోసం రైతులు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. మండలంలో ఉన్న చిన్న, పెద్ద చెరువులకు వర్షపు నీరే ఆధారం. ఇట్టి నీరు నిల్వ చేయడానికి చెరువుల్లోని మట్టి పూడికలు ఎక్కువగా తీస్తే వచ్చే నీరు నిల్వ ఉండటమే గాకుండా భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశముంటుందని తద్వారా పంటలు ఎండిపోకుండా సాగు నీరు అందేలా ఉంటుందని రైతులు కోరుకుంటున్నారు. ఈ మండల రైతాంగాన్ని ఆదుకోవాలని గతంలో ప్రస్తుత వ్యవసాయ, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బేతుపల్లి ప్రత్యామ్నాయ కాలువ నిర్మించి ఈ చెరువు నుండి ఈ మండలంలో దాదాపు 32 చెరువులకు కాల్వ ద్వారా నీళ్ళు రప్పించి, రైతులు పంటలకు సాగు నీరు ఇస్తున్నారు. అదృష్టవశాత్తు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు ఇటువైపు నుండి నిర్మిస్తుండటంతో ఈ రోడ్డుకి మట్టి అవసరం కావడంతో గ్రీన్ ఫీల్డ్ గుత్తేదారు చెరువులను మట్టి కోసం అనుమతులు తీసుకోవడం జరిగింది. మండలంలో దాదాపు 15 చెరువులకు పైగా మట్టి అనుమతులు తీసుకున్న గుత్తేదారు చెరువుల్లో మట్టి లోతుగా తీసి, వచ్చే వర్షపు నీరు నిల్వ ఉండేలా చేస్తే భూగర్భ జలాలు పెరగటమే కాకుండా చెరువు ఆయకట్టు చివర రైతుల వరకు వేసిన పంటలు ఎండిపోకుండా పంటలు పండుతాయని నీటి పారుదల, రెవెన్యూ శాఖల అధికారులను రైతులు వేడుకుంటున్నారు. రైతుల శ్రేయస్సే దృష్టిలో పెట్టుకుని చెరువుల్లో అధికంగా మట్టి తీసి, వచ్చే నీరు చెరువుల్లో ఎక్కువగా నిల్వ ఉండేలా సంబంధిత శాఖ అధికారుల ప్రోత్సాహంతో గుత్తేదారు సహకరించి, ఆయకట్టు రైతులకు దోహదపడాలని రైతులు కోరుతున్నారు. చెరువుల్లో నిల్వ ఉన్న నీరు ఆయకట్టు చివరి భూములకు తూముల ద్వారా నీరు చేరేలా అధికారులు చొరవ చూపాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## కామేపల్లిలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**కామేపల్లి:** కామేపల్లిలో బక్రీద్ పండుగను ముస్లీం సోదరులు సోమవారం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. త్యాగానికి ప్రతీకగా ముస్లీం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని వైభవంగా జరుపుకున్నారు. అదే విధంగామండల పరిధిలోని ఊట్కూరు, తాళ్లగూడెం, ముచ్చర్ల, గోవింద్రాల, మద్దులపల్లి, కెప్టెన్ బంజర, పండితాపురం, పొన్నెకల్లు, జాస్తిపల్లి, పాతలింగాల, పింజరమడుగు, నెమలిపురి తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముస్లీం సోదరులు షేక్ ఇబ్రహీం, ఎస్‌డి రహీం, రజాక్, షేక్ తాజుద్దీన్, షేక్ ఖలీల్, షేక్ జాకీర్, షాకీర్, షేక్ ఖాజా, జలీల్, మున్నీర్, పెంటు సాహెబ్, జహీర్, సలీమ్, ఇమామ్, షంషుద్దీన్, బడే సాహెబ్, ఎంఎస్ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్ధులకు విద్యా సామగ్రి పంపిణి




*తల్లాడ, జూన్ 17, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం, గోపాలపేట, జగన్నాథపురం, మంగాపురం, నూతనకల్లు, నారాయణపురం గ్రామాలకు చెందిన 320 మంది పేద విద్యార్ధినీ విద్యార్థులకు కారుణ్య సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో సోమవారం కారుణ్య సర్వీస్ కార్యాలయంలో నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, సొసైటి అధ్యక్షురాలు గొడుగునూరి ఝాన్సీ, కార్యదర్శి గొడుగునూరి బాలరెడ్డి, తాళ్ళపల్లి కృష్ణ, దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక అధ్యక్షుడు గుమ్మా నరేష్, వేమిరెడ్డి చలపతిరెడ్డి, గొడుగునూరి తిరుపతమ్మ, కృష్ణమ్మ, నరసింహారావు, డి. అంకమరాజు, దారా సంతోష్, తిగుళ్ళ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా బక్రీద్ వేడుకలు



*తల్లాడ, జూన్ 17, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో బక్రీద్ వేడుకలను ముస్లిం సోదర సోదరీమణులు సోమవారం అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. తల్లాడ, మల్లారం, నారాయణపురం, అన్నారుగూడెం, నూతనకల్, మిట్టపల్లి, బిల్లుపాడు, కుర్నవల్లి, కలకొడిమ, వెంకటాపురం గ్రామాల్లో ముస్లిం సోదరులు మసీద్‌లకు, ఈద్గాలకు వెళ్ళి ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పెండింగ్‌లో ఉన్న పోడు భూములకు పట్టాలివ్వాలి



*పెనుబల్లి, జూన్ 17, ప్రభాతవార్త*

పెండింగ్‌లో ఉన్న పోడు భూములకు పట్టాలివ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి చిమట విశ్వనాథం అధ్యక్షతన సోమవారం మండల పరిధిలోని పార్ధసారథిపురంలో జరిగిన పోడు సాగుదారుల సమావేశంలో జాజిరి మాట్లాడుతూ పోడు సాగుదారులందరికీ ఐటిడిఏ ద్వారా బోర్లు, కరెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. పోడు భూములు, పట్టాలు రాని వారికి త్వరగా మంజూరు చేయాలన్నారు. గిరిజనేతర పేదలు పోడు సాగులో ఉన్న వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. గతంలో గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు, సంఘం సభ్యులు పాయం రాములు, గుంజా దాసు, సాయం కన్నప్ప, గుంజా గోపాల కృష్ణ, మహేష్, నాగమణి, విజయలక్ష్మి, పద్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## నిరంతర విద్యుత్ ఏన్కూరు కు ప్రత్యామ్నాయ సబ్ స్టేషన్




*సత్తుపల్లి,జూన్,17,ప్రభాతవార్త*

;వినియోగా దారులకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ అందించటంలో బాగంగా సత్తుపల్లి డివిజన్ పరిధిలో ఏన్కూరు సబ్‌స్టేషన్‌కు ప్రత్యామ్నాయ సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్టు సత్తుపల్లి విద్యుత్ శాఖా డిఇ యల్.రాములు తెలిపారు. గతంలో ఏన్కూరుకు 33 కెవి లైను ఒక్కటే ఉండగా నేడు ప్రత్యామ్నాయ లైనుగా 33 కె.వి. జూలురుపాడు లైన్‌ను (132 కెవి సబ్ స్టేషన్ చంద్రుగొండ నుండి)అందుబాటులోకి తీసుకు రావటం జరిగిందన్నారు. దీనిద్వారా అత్యవసర పమయంలో ఒక 33 కెవి లైన్‌లో సమస్యలు ఉన్నను ప్రత్యామ్నాయ 2వ 33 కెవిలైన్ ద్వారా విద్యుత్ అంతరాయం సమయములో తగ్గించు కొవాటంలో సహాయపడుతుందన్నారు. ఈ ప్రత్యామ్నాయ 33 కెవి లైన్ వలన ఏన్కూరు, తిమ్మరావుపేట, నాచారం సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల వినియోగాదారులకు విద్యుత్ అంతరాయం సమయమును తగ్గించడంలో దొహద పడుతుందని ఈ లైను వేయటనికి సహకరించిన రైతులకు సంస్థ తరపున డిఇ రాములు ధన్యవాదాలు తెలిపారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గారావు మృతి




*సత్తుపల్లి,జూన్,17,ప్రభాతవార్త*

;సత్తుపల్లి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిపూడి దుర్గారావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంగా ఉంటు ఎన్‌టిఆర్ జిల్లా పొందురు గ్రామంలోని తన స్వగృహంలో సోమవారం మృతి చెందారు. మృతి వార్తా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టార్ మట్టా రాగమయిదయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పార్టీ ప్రముఖులు చల్లగుళ్ళ నర్సిహారావు, గాది చెన్నారావు, చెలసాని సాంబశివరావు, పట్టణంలోని తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల అనుచెరులు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కమారుడు జి.గాంధీ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. దుర్గారావు మృతికి సానుభూతిగా సత్తుపల్లిలోని మెడికల్ షాపులు ఉదయం నుంచి మధ్యహ్నాం వరకు బంద్ పాటించారు.

## డివిజన్‌లో ప్రజావాణి

సత్తుపల్లి డివిజన్ పరిధిలోని 11 సెక్షన్‌ల కార్యాలయాలు 3 సబ్ డివిజన్ కార్యాలయాలు 2 రెవెన్యు కార్యాలయల్లో రాష్ట్ర విద్యుత్ సియండి అదేశాను సారం సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు డిఇ రాములు తెలిపారు. ో 7 ఫిర్యాదులు రాగ తక్షణం 5 ఫిర్యాదులు పరిష్కరించామని, మిగిలిన 2 ఫిర్యాదులు సంస్థ నిర్దేశించినా గడువులోగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రజావాణి కార్యాక్రమం ప్రతి సోమవారం డివిజన్ పరిధిలోని అన్ని కార్యాలయల్లో ఉదయం గం;10, నుంచి మధ్యహ్నాం గం;1, వరకు నిర్వహించటం జరుగుతుందని ఈకార్యక్రమన్ని వినియోగదారులు వినియెగించుకోవాలని డిఇ రాములు తెలిపారు.

## స్నేహితురాలికి బాల్యమిత్రుల ఆపన్నహస్తం

*లింగాలఘణపురం, జూన్ 17 ప్రభాతవార్త :*



లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న 2004-05బ్యాచ్‌లో రిజ్వాన్ అనే స్నేహితురాలికి క్యాన్సర్ రావడంతో పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమ స్నేహితురాలికి ఎలాగైనా సహాయం చేయాలని అనుకుని అందరూ కలిసి రూ.34వేలు ఆర్థికసాయం అందచేశారు. తోటి స్నేహితురాలు ఆపదసమయంలో ఆర్థికసాయం అందించడంపట్ల స్థానికులు అభినందనలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో బాల్య సతీష్ చిటుకుల అశోక్, పిల్లి భరత్, పెండ్లి అశోక్, గైని సంపత్, బొట్ల శారద, బండ శ్రీను, గండి ప్రవీణ్, చిలుక నరేష్, బేతి భాస్కర్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

*రఘునాథపల్లి, జూన్ 17 ప్రభాతవార్త :*



బక్రీద్ పర్వదినాన్ని రఘునాథపల్లి మండలకేంద్రంతోపాటు మండలంలోని ఖిలాషాపురం, ఫతేషాపురం, కంచనపల్లి ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలను జరుపుకున్నారు. ఈద్ ఆల్ ఆదా ను పురస్కరించుకుని చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరుపకున్నారు. దీంతో ఈద్గాల వద్ద సందడి వాతావరణంతోపాటు ఆధ్యాత్మికత వాతావరణం నెలకొంది. ఈ ప్రార్థనలో మత గురువు రిజ్వాన్ అహ్మద్ బక్రీద్ పండుగ యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను గురించి బోధనలు చేశారు. బక్రీద్ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రజలందరు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఎదురుపడిన ప్రతీ ఒక్కరిని ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జడ్పీటీసీ బొల్లం అజయ్, మాజీ జడ్పీటీసీలు లింగాలజగదీష్‌చందర్‌రెడ్డి, మారజోడు రాంబాబు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మదీనా మజీద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.బషీరుద్దీన్, మహ్మద్ రఫీ, మహ్మద్ బాసు, నవాబు, మహ్మద్ దస్తగిరి, అబ్బాస్, నబి, సాదిక్, అజ్మత్, ఉస్మాన్, షబ్బీర్, సర్వర్‌మియా, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

*చిల్పూర్, జూన్ 17 ప్రభాతవార్త :*



చిల్పూ ర్ మండలంలోని చిన్నా పెండ్యాల గ్రామానికి చెందిన ఆమంచ లింగయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న పద్మశాలి సంఘం లింగయ్య కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం రూ.20వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈకార్యక్రమంలో గజ్జల దామోదర్, పేరాల నాగభూషణం, ఆమంచి జ్ఞానేశ్వర్, లక్ష్మయ్య, పెరాల కుమారస్వామి, సామల రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా దానం చేసిన బత్తిని శ్రీనివాసరావు





*కామేపల్లి, జూన్ 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాసరావు విద్యా దానం చేసి ఆదర్శంగా నిలిచారు. గత సంవత్సరం 2023 ఏప్రిల్ నెలలో మద్దులపల్లిలోని తన ఇంటిని గ్రంథాలయంగా మార్చి గణిత ఉపాధ్యాయుడు బత్తిని శ్రీనివాసరావు సమాజంలో నేను సైతం అంటూ మరో అడుగు ముందుకేసి ప్రభుత్వ పాఠశాలలో చదివే 10మంది పేద విద్యార్థులను దత్తత తీసుకొని దాదాపు 16నెలల పాటు గణితం, సైన్స్ సబ్జెక్టులలో ఉచిత బోధన చేశారు.అంతే కాకుండా వారికి కావాల్సిన నోటు పుస్తకాలు, స్టడీ చైర్‌లను సొంతంగా అందజేశారు.శ్రీనివాసరావు కృషి,పట్టుదల ఫలితంగా 10వ తరగతి ఫలితాలలో గణితం, సైన్స్ సబ్జెక్టులలో మంచి మార్కులతో విద్యార్థులు ఉతీర్ణత సాధించారు.వరికొల్లు రాము అనే విద్యార్థికి డీఆర్డీఏ గవర్నమెంట్ పథకం ద్వారా కార్పొరేట్ కాలేజిలో ఉచిత ఇంటర్మీడియట్ విద్యకు ఎంపికయ్యారు.మరో 5గురు విద్యార్థులు సైతం గురుకుల కాలేజీల్లో ఇంటర్మీడియట్ ఉచిత విద్యకు సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందని సోమవారం ఆనందాన్ని వ్యక్తం చేశారు.కాగా బత్తిని శ్రీనివాసరావు విద్యాదానం చేయడం పట్ల మండల వ్యాప్తంగా సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.తన ఇంటిని గ్రంథాలయంగా మార్చివేసి ఉచితంగా విద్యాబోధన చేసి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు అతను చేస్తున్న కృషి పట్టుదల ఆనందదాయకమని ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రాఘవులు కుటుంబానికి ఆర్థిక సాయం



*కామేపల్లి, జూన్ 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన గొర్రె రాఘవులు కుటుంబానికి పూర్వ విద్యార్థులు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు.2000-01 ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్‌సి బ్యాచ్‌కి చెందిన విద్యార్థుల సహకారంతో రూ.50వేలను ఆర్థిక సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు వేముల వెంకట్ నారాయణ, కుడితి నరేష్, కొరివి కోటయ్య, కోలా దర్గయ్య, ఈసుబ్, ఐ.రవికుమార్, దేవండ్ల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు ఆలోత్ లాల్య మృతి



*కామేపల్లి, జూన్ 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలోత్ లాల్య (80) మృతి చెందగా వారి భౌతిక దేహాన్ని టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి సోమవారం సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరచి కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎప్పటికీ ఉంటాయని వారికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలోతు సరిరామ్ నాయక్, బానోతు బాబునాయక్, భూక్యా బాలు నాయక్, మాజీ సర్పంచ్ మాలోతు మున్నా నాయక్, సొసైటీ డైరెక్టర్ జైతు రామ్, మాలోతు ప్రేమ్‌కుమార్, చిన్న నాయక్, భూక్యా కిషన్, ఆలోతు నందు, ఈరా నాయక్, మాలోతు బావుసింగ్, చిన్న,మంగీలాల్, శంకర్, వీరన్న, సక్రు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఘనంగా నేలకొండపల్లిలో బక్రీద్ వేడుకలు





*నేలకొండపల్లి, జూన్ 17 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండలంలోని వివిద గ్రామాలలో సోమవారం ముస్లీమ్ సోదరులు బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి, బోదులబండ, కొరట్లగూడెం, చెరువుమాధారం తదితర గ్రామాలలోని ఈద్గాల వద్ద ముస్లీమ్ సోదరులు ప్రత్యేక ప్రార్దనలు చేసారు. పరస్పర ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం, స్నేహితులను, బంధువులను తమ ఇంటికి ఆహ్వానించి సేమియా పాయసంలను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి జమా మసీదు కమిటి అధ్యక్షుడు ఎండి మహబూబ్‌అలీ, కార్యదర్శి ఎస్‌కే.సుభాన్‌మియా, కోశాధికారి పటాన్‌షాషా, ముస్లీమ్ సోదరులు ఎస్‌కే.ముస్తఫా, ఎస్‌కే.ఇస్మాయిల్, ఎండి షాకీర్, సత్తార్, ఎండి.వాజిద్, జమాల్, ఎస్‌కే.యాకూబ్‌పాషా, ఎస్‌కే.షరీఫుద్దీన్, ఎస్‌కే.రహీమ్, ఎస్‌కే.జహీర్, ఎస్‌కే.ఇమామ్, ఖాజా, అబ్దుల్, ముస్తఫా, మీర, అహ్మద్, రఫీ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న కలక్టర్ గౌతమ్‌కు సన్మానం



*నేలకొండపల్లి, జూన్ 17 ప్రభాతవార్త:*

బదిలీ అయి వెళ్తున్న జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్‌ను సోమవారం ఖమ్మం లోని కలక్టర్ క్యాంప్ కార్యాలయం నందు నేలకొండపల్లి భక్తరామదాసు విధ్వత్ కళాపీటం ప్రతినిధి బృందం కల్సి శాలువా కప్పి భక్తరామదాసు చిత్రపటం మెమెంటోను అందచేసారు. భక్తరామదాసు ధ్యాన మందిరం అభివృద్ధి కోసం జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ చేసిన కృషిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు విధ్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు కర్నాటి శంకరరావు, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, ఒరుగంటి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవల్లో న్యాయవాదుల పాత్ర కీలకం -దుద్దిళ్ళ శ్రీనుబాబు

*రామగిరి-ప్రభాతవార్త*

పేద ప్రజలకు న్యాయ సేవలను మెరుగైన స్థాయిలో అందించేందుకు న్యాయవాదుల పాత్ర కీలకంగా ఉండాలని శ్రీపాద ట్రస్టు చైర్మన్,మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ళ శ్రీనుబాబు అన్నారు.టీపీసీసీ లీగల్ సెల్ మాజీ కన్వీనర్ చందుపట్ల రమణా కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు క్రీ.శే.బండ రాజేంద్ర ప్రసాద్ కుమార్తె మహిళా న్యాయవాది బండ మాధురి ఏర్పాటు చేసిన న్యాయ సేవా కేంద్రాన్ని దుద్దిళ్ళ శ్రీనుబాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న బండ మాధురి ని అభినందించి శుబాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో రమణా రెడ్డి,లాయర్ సయేందర్,నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సేవలు ప్రశంసనీయం



- ప్రియాంక ఆల దంపతులను సన్మానించిన జెడ్పీ చైర్మన్ కంచర్ల

కొత్తగూడెం, జూన్ 17 – ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ ప్రియాంక ఆల అందించిన సేవలు ప్రశంసనీయమని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌ను తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ దంపతులకు శాలువ కప్పి వీడ్కోలు పలికారు. ఆమె పనిచేసిన కాలంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను సమర్ధవంతంగా, ప్రశాంత వాతావరణంలో ఇటు ప్రజలకు, అటు ఎన్నికల సిబ్బందికి కానీ ఎటువంటి చిన్న ఇబ్బందులు కూడా లేకుండా చాలా సమర్ధవంతంగా నిర్వహించారని అభినందించారు. భవిష్యత్తులో ఇలాగే ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజలకు మరింత మంచి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆళ్ల మురళి, నాని, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, పలువురు పాల్గొన్నారు.



# బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

- ప్రణాళికాబద్ధంగా బొగ్గు ఉత్పత్తికి పాటుపడాలి
- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఆపరేషన్స్‌అండ్ పా) ఎస్‌వీకే.శ్రీనివాస్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17 :

సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి వార్షికలక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్ అండ్ పా) ఎస్‌వీకే.శ్రీనివాస్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీకేఓసీ-2, పీకేఓసీ-4 గనులను సందర్శించి వ్యూపాయింట్‌ల ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా పాటుపడాలని అన్నారు. పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు మ్యాన్‌పవర్‌తో పాటు యాంత్రికశక్తిని వినియోగించుకోవాలన్నారు. 2024-25 సంవత్సరానికి నిర్ధేశించిన 126.5లక్షల టన్నుల లక్ష్యాన్ని అధిగమించేందుకు సమిష్టికృషి చేయాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున రహదారులపై బురదచేరి వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉందని, రహదారులకు ఇరువైపులా కాల్వలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మిపతిగౌడ్, ఏరియా అధికారులు నర్సిరెడ్డి, శ్యామ్‌సుందర్, రాంబాబు, వీరభద్రుడు, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రమణీయంగా రామయ్య కల్యాణం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం సోమవారం రమణీయంగా సాగింది. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అనేకమంది భక్తులు స్వామి వారి దర్శనార్ధం స్వామి వారి సన్నిధికు దర్శనార్ధం వచ్చేసారు. అదేవిధంగా 107 మంది దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. ముందుగా అర్చకస్వాములు ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు. అదేవిధంగా చిత్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని సుదర్శన హోమ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

# భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సోమవారం కర్ణాటక రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ డా.బీ.బసవరాజు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్ అండ్ పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్‌లు విరివిగా కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా, అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థాన అధికారులు శాలువాతో సన్మానించారు. శ్రీస్వామి పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో స్వామి వారు ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ నిర్వహించి ఆరాధన సేవాకాలం, అనంతరం నిత్య బలిహరణ, తదితర పూజాది కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం మండపంలో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో నిత్యకళ్యాణ క్రతువును ఘనంగా నిర్వహించారు. సోమవారం ఏకాదశిని పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు భద్రాచలం స్వామి వారి సన్నిధికి పోటెత్తారు.

# పదోన్నతులు ఇప్పించడంలో చొరవచూపాలి

- మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎంకు టీబీజీకేఎస్ నాయకుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కేపీయూజీ మైన్ నందు విధులు నిర్వహిస్తున్న 94మంది అండర్‌గ్రౌండ్ మజ్దూర్ కార్మికులకు సర్ఫేస్ మజ్దూర్ పదోన్నతులు ఇప్పించేలా యాజమాన్యం చొరవచూపాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు సోమవారం ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మిపతిగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, మహేష్, వినయ్‌కుమార్, ఇమ్రాన్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుక

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



బక్రీద్‌ను పురస్కరించుకుని భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో ఉన్న ఈద్గాలో వేలాదిమంది ముస్లీంలు సోమవారం బక్రీద్ నమాజ్ ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ .. త్యాగం, స్నేహం, పవిత్రత, దయ గుణానికి ప్రతీకగా నిలిచిన పవిత్రమైన రోజు బక్రీద్ అన్నారు. ఇబ్రహీం సలాం వృద్ధాప్యంలో లేక లేక ఒక పుత్రుడు జన్మిస్తే ఆ పుత్రుడుని కుర్బాని చేయాలని అల్లా ఆదేశిస్తే ఆయన వెంటనే అల్లా ఆజ్ఞని పాటిస్తూ కుమారుడిని కుర్బానీయటానికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. అలాంటి త్యాగానికి ఒడిగట్టిన ఇబ్రహీంసలాంకు ప్రత్యేకగానే ముస్లీంలందరూ కూడా బక్రీద్ రోజు పొట్టేలు లేదా మేకపోతును కుర్బానీ చేసి మూడు భాగాలు చేసి ఒక భాగం పేదవారికి, ఒక భాగం బంధువులకు, మరొక భాగం కుర్బానీ ఇచ్చిన వారు ఉంచుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో హిందూ, ముస్లీం భాయ్ భాయ్‌గా ఉండాలని, ఎలాంటి హింసలకు తావు రాకూడదని ఖురాన్‌లో గాంధీ మార్గమే రాసి ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షఫీ, అబ్దుల్లా, మునాఫ్, షేక్ అజీమ్, సర్ఫరాజ్, అలీ భాష, అక్బర్, సింధా, షరీఫ్, అలీమ్ ఖాన్, సలీం రహీం, నవాబ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.